రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 25 | సంచిక : 3 | హైదరాబాద్ | ఆదివారం 22 డిసెంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



### సబ్ కమిటీ వేసింది
## రైతుబంధు ఎగ్గొట్టేందుకే..
### సర్కారుపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ రైతుబంధుపై సబ్ కమిటీ వేసింది రైతుబంధు ఎగ్గొట్టేందుకేనని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సర్కారు తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ ఎన్ని అబద్ధాలు అంటే.. తెలంగాణలోని రైతుల ఆత్మహత్యలపై కూడా ప్రభుత్వం కూడా దిగజారింది. 2014లో అధికారంలో వచ్చిన తర్వాత రైతు ఆత్మహత్యలు సంవత్సరానికి నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం.. 1348 రైతు ఆత్మహత్యలు జరిగాయి. 2015లో 1400, 2016లో 645, 2017లో 851, 2018లో 908 రైతు ఆత్మహత్యలు జరిగాయి. 2019లో రైతుబంధు స్టార్ట్

- మిగతా 2వ పేజీలో



### ప్రపంచానికే
# నైపుణ్య రాజధాని భారత్!
### కువైత్‌లో ప్రవాసభారతీయులతో మోదీ.. నేడు ఆ దేశరాజు, ప్రధానితో సమావేశం

**భారతీయుల శ్రమశక్తి, నైపుణ్యాలు నవ కువైత్ నిర్మాణానికి ఎంతగానో ఉపయోగపడతాయని.. ప్రపంచానికే నైపుణ్య రాజధాని అయ్యే సత్తా భారత్‌కు ఉందని ప్రధాని మోదీ అన్నారు. రానున్న కొన్ని దశాబ్దాలపాటు ప్రపంచంలోనే అత్యంత యువ దేశంగా భారత్ ఉంటుందని పేర్కొన్నారు. కువైత్ రాజు షేక్ మిషాల్ అల్ అహ్మద్ అల్ జుబేర్ అల్ సబహ్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం కువైత్‌కు చేరుకున్న ప్రధాని.. ఇక్కడి 'షేక్ సాద్ అల్ అబ్దుల్లా ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్'లో ప్రవాస భారతీయులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. "మీరందరూ భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చారు.**

**కువైత్ సిటీ :** మిమ్మల్ని ఇలా చూస్తుంటే ఇక్కడ మినీ భారతదేశమే ఉన్నట్టుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. "ఏటా భారతదేశం నుంచి కువైత్‌కు వస్తున్న వందలాది మంది భారతీయులు కువైత్ సమాజానికి భారతీయ ఆత్మను జోడిస్తారు. కువైత్ కాన్వాసను.. భారతీయ నైపుణ్యాలు, ప్రతిభతో నింపేస్తారు" అని మోదీ కొనియాడారు. నలభైమూడేళ్ల క్రితం.. 1981లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత.. ఒక భారత ప్రధాని కువైత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఆ విషయాన్ని కూడా మోదీ ప్రస్తావించారు. "ఇక్కడి నుంచి ఇండియాకు రావడానికి మీకు పట్టేది నాలుగు గంటలే. కానీ.. ఒక భారత ప్రధాని కువైత్‌కు

- మిగతా 2వ పేజీలో



### పదేండ్ల పాలనపై
## సిగ్గు పడండి

- రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు
- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు
- రాళ్లు, గుట్టలకూ రైతుభరోసా ఇద్దామా?
- రూ.22వేల కోట్లను ఇలాగే అనర్హులకు కట్టబెట్టారు
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

**హైదరాబాద్:** పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై ఆపార్టీ నేతలు సిగ్గుపడాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. తొమ్మిదిన్నరేండ్ల ఆపార్టీ పాలన దోపిడీలు, దౌర్జన్యాలు, నిర్బంధాలతోనే సాగిందని విమర్శించారు. 80వేల పుస్తకాలు చదివిన అపర మేధావి,

- మిగతా 2వ పేజీలో



### డాక్టర్ ప్రదీప్కుమార్‌కు
## ఫ్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డు

(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)

ఆసియా టు డే ఇండియా సంస్థ వైద్యరంగంలో ఉత్తమ అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్‌కు ప్రతి సంవత్సరం అందజేసే ఫ్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డును కరీంనగర్‌లోని శ్రీసాయి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్‌కు 2024 సంవత్సరానికిగాను లభించింది. ఈ అవార్డుల ప్రధానోత్సవం శనివారం హైదరాబాద్‌లో ఆ సంస్థ నిర్వహించగా శ్రీసాయి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ చైర్మెన్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ చిట్టుమల్ల, మాజీ మంత్రి, బీజేపీ నాయకులు ఈటల రాజేందర్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సమక్షంలో రాష్ట్ర

- మిగతా 2వ పేజీలో



### ఉచిత బస్సుపై ప్రభుత్వానికి
## నిబద్ధత లేదు: షర్మిల

**అమరావతి:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై కూటమి ప్రభుత్వానికి నిబద్ధత లేదని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి విమర్శించారు. కాలయాపన తప్ప ఇచ్చిన హామీని నిలబెట్టుకునే బాధ్యత కనిపించడం లేదని శనివారం ఎక్స్ వేదికగా ఆరోపించారు. అధికారం చేపట్టిన ఆరు నెలల్లో పండుగలు, పబ్బాలు పేరు చెప్పి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని దాటవేశారని అన్నారు. బస్సులు కొంటున్నామని చెప్పుకొచ్చారని.. ఇప్పుడు మంత్రివర్గ ఉపసంఘం పేరుతో మరికొన్ని రోజుల సాగతీతకు సిద్ధమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంలో ఇన్ని బాలారిష్టాలు ఎందుకని సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. తెలంగాణ, కర్ణాటకల్లో అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేశాయని షర్మిల చెప్పారు. జీరో టికెట్ల కింద నెలకు రూ.300 కోట్లు ఆర్టీసీకి చెల్లించడానికి నిధులు లేవా? అని ప్రశ్నించారు. నూతన సంవత్సర కానుకగానైనా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తారా? లేదా? అని నిలదీశారు.



### నాకు మానవత్వం
## లేదనడం సరికాదు

- రోడ్ షో చేయలేదు..
- ఏ పోలీస్ అధికారీ నాకు చెప్పలేదు..
- థియేటర్ నాకు దేవాలయంలాంటిది
- నాకూ ఆ వయస్సున్న కొడుకు ఉన్నాడు.. నేనూ బాధపడుతున్నా
- నా వ్యక్తిత్వాన్ని కించపరచడం బాధగా ఉంది.
- నూటికి నూరు శాతం అన్నీ తప్పుడు ఆరోపణలే.. : సినీ నటుడు అల్లు అర్జున్

'నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని దిగజార్చేలా చేస్తున్న ఆరోపణలను మనసుకి తీసుకోలేకపోతున్నాను' అని హీరో అల్లుఅర్జున్

- మిగతా 2వ పేజీలో



### ఇస్రో, ఈసా మధ్య ఒప్పందం..
## వ్యోమగాములకు శిక్షణపై సంతకాలు..

3లో

### అసెంబ్లీ ఎన్నికలకు ముందు
## ఢిల్లీలో ఆప్‌కు షాక్..!



3లో



## వాయనాడ్‌లో ప్రియాంకాగాంధీ అక్రమంగా గెలిచారు..
### కేరళ హైకోర్టులో బీజేపీ అభ్యర్థి పిటిషన్

# ప్రపంచానికే నైపుణ్య రాజధాని భారత్!



(మొదటి పేజీ తరువాయి)

రావడానికి నాలుగు దశాబ్దాలు పట్టింది” అని పేర్కొన్నారు.

## మాటకు కట్టుబడి..

‘ఎక్స్’ వేదికగా తాను ఇచ్చిన మాట ప్రకారం ఇండియన్ ఫారిన్ సర్వీస్ మాజీ అధికారి, 101 సంవత్సరాల వయోవృద్ధుడు అయిన మంగళ్ సెయిన్ హండాను మోదీ ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు. తన తాత మంగళ్ హండా ప్రధాని వీరాభిమాని అని.. కువైత్ పర్యటనకు వచ్చినప్పుడు ఆయన్ను కలిసి మాట్లాడాలని హండా మనవరాలు శ్రేయ జునేజా ‘ఎక్స్’ వేదికగా ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తప్పకుండా కలుస్తానని మోదీ ఎక్స్‌లోనే ఆమెకు సమాధానమిచ్చారు. నిజానికి మంగళ్ హండా 100వ పుట్టినరోజు సందర్భంగానే ప్రధాని మోదీ ఆయనకు వ్యక్తిగత లేఖ ద్వారా గతంలో శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పుడు ప్రధాని వ్యక్తిగతంగా తనను కలవడంతో ఎంతగానో సంతోషించారు. కాగా.. ప్రధాని మోదీ ఆదివారం నాడు కువైత్ రాజును, ప్రధానమంత్రిని కలవనున్నారు.

## మోదీకి సాదర స్వాగతం

రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని మోదీ శనివారం కువైట్ చేరుకున్నారు. కువైట్ రాజు ఆహ్వానం మేరకు అక్కడకు చేరుకున్న మోదీకి ఆ దేశ ఉప ప్రధాని షేక్ ఫహాద్ యూసుఫ్ సౌద్ అల్ సబహ్ విమానాశ్రయంలో సాదరంగా స్వాగతం పలికారు. అక్కడకు చేరుకున్న అనంతరం ప్రధాని ‘సలామ్ మోదీ’ కార్యక్రమంలో భాగంగా మొదట ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. ఓ వైపు ప్రవాస భారతీయులంతా చప్పట్లు, వందేమాతరం నినాదాలతో హోరెత్తిస్తుండగా అక్కడున్న వారందరినీ మోదీ పలకరించారు. రామాయణం, మహాభారతాలను అరబిక్‌లోకి అనువదించిన అబ్దుల్లా అల్ బెరూన్, ఈ ఇతిహాసాలను అరబిక్‌లో ప్రచురించిన అబ్దుల్ లతీఫ్ అల్ సెనెఫలను మోదీ పలకరించారు. ఈ పర్యటనలో అరేబియన్ గల్ఫ్ కప్ ఫుట్‌బాల్ ప్రారంభ పోటీలకు మోదీ హాజరయ్యే అవకాశం ఉంది. మరోవైపు డిసెంబరు 1 అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ ధ్యానాన్ని తమ జీవితంలో ఓ భాగం చేసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని రన్ ఆఫ్ కచ్‌లో జరుగుతున్న ‘రన్ ఉత్సవ్’లో పాలుపంచుకోవాల్సిందిగా మోదీ అందరికీ ఆహ్వానం పలికారు.



# సబ్ కమిటీ వేసింది రైతుబంధు ఎగ్గొట్టేందుకే..

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాక 2019లో 499, 2020లో 471, 2021లో 359, 2022లో కేవలం 178 రైతు ఆత్మహత్యలు జరిగాయి. ఇది రైతుబంధు, రైతుబీమా ప్రభావం కాదా? పెరిగిన వ్యవసాయ విస్తరణ ఫలితం కాదా? అందుబాటులోకి వచ్చిన చెరువులు, కాళేశ్వరం ప్రాజెక్టులతో స్థిరీకరించబడ్డ సాగు కాదా? వ్యవసాయం కాదా? ఇది ప్రామాణికం కాదా?’ అంటూ నిలదీశారు. ‘రైతు ఆత్మహత్యల్లో భారతదేశంలో తెలంగాణ భాగస్వామ్యం 11శాతం ఉండేది. దాన్ని 1.57శాతానికి తగ్గిస్తే.. దాన్ని కూడా చిన్నగా చేసి.. చూపే చిల్లరప్రయత్నం రేవంత్‌రెడ్డి చేసిండు. ఇంకా నికృష్టపు మాటలు. వీళ్లు మాకు అప్పచెప్పిన నాటే సర్‌ప్లస్‌గా ఇచ్చినం అని చెబుతున్నడు. రేవంత్‌రెడ్డికి చరిత్ర తెలియదు.. వర్తమానం తెల్వదు. లెక్కలు అంతకన్నా తెల్వదు. తెలంగాణ, ఆంధ్రాతో కలిసిన నాడే 1956 సంవత్సరంలో సర్‌ప్లస్ స్టేట్. 1968లో సర్‌ప్లస్ స్టేట్ తెలంగాణ మొదటి సారి ప్రారంభమైనప్పుడు. 2001లో రెండోదశ ఉద్యమం ప్రారంభమైనప్పుడు సర్‌ప్లస్ స్టేట్. 2014లో తెలంగాణ వచ్చినప్పుడు సర్‌ప్లస్ స్టేట్. కొత్తగా నీ కాంగ్రెస్ పార్టీ పీకింది లేదు. ఇచ్చింది ఏం లేదు. మీ ప్రభుత్వం ఊడబొడిచిందేమీ లేదు. ఇంకా సిగ్గుమాలిన మాట. ఒక సంవత్సరంలో రూ.20వేలకోట్లు రుణమాఫీకి ఇచ్చినం అన్నడు. కేవలం ఇచ్చింది లెక్కగడితే రూ.12వేలకోట్లు దాటదు. కానీ, అదే మా ప్రభుత్వం పదేళ్లలో రూ.28వేలకోట్ల రుణమాఫీ రెండు దఫాల్లో. మరో వైపు రూ.73వేలకోట్ల రైతుబంధు. ఈ రెండు కలిపితే రైతుల ఖాతాల్లో పైసలు లెక్కపెడితే రూ.లక్ష కోట్లు దాటింది’ అని తెలిపారు. ‘ఇవాళ రైతుబంధు భారతదేశానికి ఆదర్శమైంది. పీఎం కిసాన్‌గా పేరు మారింది. కృషిబంధు బెంగాల్‌లో.. ఇంకా చాలా రాష్ట్రాల్లో పేరు మారింది. ఇవాళ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాం. రాష్ట్ర రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాం. సబ్ కమిటీ వేసిందే టైమ్‌పాస్‌కి, రైతుబంధు ఎగ్గొట్టెందుకు, కోత పెట్టేందుకు. ఉద్యోగస్తులకు నేను ఇయ్యా రైతుబంధు ఇవ్వనని ఎందుకు చెప్పలేదు అని నేను ఇవాళ అడిగినా.. ఉద్యోగస్తుడి తల్లిదండ్రులు వ్యవసాయదారులైతే.. ఆ ఉద్యోగస్తుడు వ్యవసాయ కుటుంబం నుంచే.. సాయంత్రం ఉద్యోగం నుంచి వస్తే పోయి వ్యవసాయం చేయడా? ఆయనకు భూమితో ఉన్న కనెక్షన్ ఎందుకు కట్ చేస్తున్నవ్. ఆయనను ఎందుకు రైతుగా గుర్తిస్తలేవు అని అడిగినాను. తెలంగాణలో 1.30కోట్ల పాన్ కార్డులు ఉన్నయ్. పాన్ కార్డ్ నిబంధన పెడితే మిగేలదీ ఎవరు? ఆలోచించాలని కోరిన. ఐటీ అంటున్నవ్.. ఆదాపు కట్టె వారిలో రైతుబిడ్డలు అయిన ఉద్యోగులు ఉన్నరు. జర్నలిస్టులు ఉన్నరు. ఐటీ కట్టేవారందరికీ రైతుబంధు తీసేస్తానంటే.. ఎవడు మిగులుతడు ? అందుకే నేను అడిగినా సమాధానం లేదు’ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.




# డాక్టర్ ప్రదీప్కుమార్‌కు ప్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. వైద్యరంగంలో ఆధునిక చికిత్సలని ముఖ్యంగా మినిమల్ ఇన్వాసీవ్ సర్జరీ (లాపరోస్కోపిక్, లేజర్ సర్జరీ) ని మారుమూల ప్రాంతంలోని పేద ప్రజలకు ప్రదీప్‌కుమార్ అందిచడం అభినందనీయమని ఈ సందర్భంగా గవర్నర్ ఆయనను అభినందించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ముఖ్య కార్యానిర్వాహణాధికారి డాక్టర్. కంచన్ తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్ల పాలనపై సిగ్గు పడండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్షనేత అసెంబ్లీకి వచ్చి, తన జ్ఞానాన్ని ఎందుకు తెలంగాణ ప్రజలకు పంచట్లేదని ప్రశ్నించారు. ఆ పుస్తకాలు చదివి, లక్షల కోట్లు ఖర్చు చేసి ‘కూలేశ్వరం’ కట్టారని ఎద్దేవా చేశారు. పదేండ్లలో రాష్ట్రంలోని అన్ని వనరుల్ని దోపిడీ చేశారనీ, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్టు నిర్ణయాలు తీసుకొని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. ఇలాంటి ఆర్థిక నేరగాళ్లను ఉరి తీసినా తప్పులేదనీ, దుబారు వంటి దేశాల్లో వాళ్లను బహిరంగంగానే ఉరి తీస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్ప వ్యవధి చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఏకబిగిన దాదాపు గంటన్నరపాటు ప్రసంగించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు సహా ఎవర్నీ వదల్లేదు. అధికారంలో ఉన్నప్పుడు వారు తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారనీ, రిజర్వుబ్యాంకు సహా ఆర్థిక సంస్థలన్నింటినీ మోసం చేసి, వేలకోట్లు దోచుకున్నారంటూ ఆయా గణాంకాలతో సహా వివరించారు. ఆ సమయంలో సభలోనే ఉన్న కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ ఎదురుదాడి చేసేందుకు ప్రయత్నించగా, స్పీకర్ అనుమతించలేదు. ఓ దశలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కే తారకరామారావు ‘ఈ కామెడీ షో ఏంటి అధ్యక్షా’ అనడం వినిపించింది. ప్రతిపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే, ఆయన చేసిన అరాచకాలన్నింటినీ చెప్పి, కడిగి పారేయాలని ఏడాదిగా ఎదురు చూస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సభకు వస్తే, చేసిన తప్పులకు సమాధానాలు ఎక్కడ చెప్పాల్సి వస్తుందో అని ఆయన ముఖం చాటేస్తున్నారని విమర్శించారు.

## రైతు భరోసాపై అనుమానాలొద్దు

రైతు భరోసాపై రాష్ట్ర రైతాంగం ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే గత పాలకులు ఇచ్చినట్టు రాళ్లు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వాలో వద్దో సూచించాలని ప్రతిపక్ష పార్టీలను కోరారు. దీనిపై ప్రధాన ప్రతిపక్షం సలహాలు తీసుకుని విధివిధానాలు రూపొందించి, ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నామనీ, రాజకీయాల కోసం వారు సభలో నానా అల్లరి చేసినా, కనీసం స్పీకర్‌కు రాతపూర్వకంగా సలహాలు, సూచనలు ఇస్తే, వాటిని పరిశీలించి, నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

## రాళ్లు, గుట్టలకూ ఇద్దామా?

బీఆర్ఎస్ హయాంలో రైతు బంధు ఉద్దేశం పెట్టుబడి సాయం పథకమనీ, గడచిన పదేండ్లలో రూ.72,817 కోట్లు దీనికోసం ఖర్చు చేశారని సీఎం వివరించారు. వీటిలో రూ.22 వేల కోట్ల ప్రభుత్వ సంపదను సాగులో లేని భూములు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం కోసం సేకరించిన భూములు, దొంగ పాస్‌బుక్కులు సృష్టించిన వారికి, క్రషర్ యూనిట్లకు, మైనింగ్ భూములకు, అనర్హులకు ఆయాచిత లబ్ది చేకూర్చారని ఆక్షేపించారు. ఇప్పుడు కూడా రైతు భరోసాను అలాగే ఇద్దామా%రొ% అని ప్రతిపక్షాలను ఉద్దేశించి అడిగారు. గతంలో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ రహదారికి, ఆమన్‌గల్ ప్రాంతంలో శ్రీశైలం రోడ్లకు కూడా రైతు బంధు ఇచ్చారని గుర్తుచేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల 50కి.మీ పరిధిలో 70 నుంచి 80శాతం వ్యవసాయం చేయడం లేదనీ, కానీ మూడు కోట్ల ఎకరాలకు రైతుబంధు డబ్బులు చెల్లించారని విమర్శించారు. రైతుబంధు రూపంలో వేలాది కోట్లు కొల్లగొట్టారని చెప్పారు. తమ ప్రభుత్వ లక్ష్యం చివరి పేదవాడికి కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు అందజేయడమేననీ, వాళ్లు ఇచ్చారు కాబట్టి మమ్మల్నీ అందరికీ ఇవ్వాలంటూ, వాళ్లనే ఆదర్శంగా తీసుకోమంటున్నారని ఎద్దేవా చేశారు.

2019లో తాను పార్లమెంట్‌లో రైతు ఆత్మహత్యలపై అడిగిన ప్రశ్నకు 2014, 2015, 2016 సంవత్సలకు సంబంధించి, అప్పటి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి సమాధానం ఇచ్చారంటూ ఆ వివరాలను సభలో ప్రస్తావించారు. ఆ గణాంకాల ప్రకారం పై మూడేండ్లలో తెలంగాణలో 2,888 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారనీ, ఇది రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే రెండో స్థానమని వివరించారు. అంత ఘనత వహించి, రైతాంగానికి ఇంకా ఏదో చేశామని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆక్షేపించారు. తెలంగాణ కంటే అత్యధిక జనాభా ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇన్ని ఆత్మహత్యలు జరగలేదన్నారు.



# తెలంగాణ సినీ పరిశ్రమపై రేవంత్ మండిపాటు .. షూటింగ్‌లకు ఏపీకి రమ్మని పవన్ కల్యాణ్ రిక్వెస్ట్

తెలంగాణలో సినిమా పరిశ్రమపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో కలకలం రేపుతుండగా మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ షూటింగ్‌లకు ఏపీకి రావాలని పిలుపునివ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్ప -2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్‌లో బెనిఫిట్ షో ప్రదర్శనను చూసేందుకు హీరో అల్లుఅర్జున్ అక్కడికి వచ్చిన రాగా జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా వ్యవహరించారని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో శనివారం పలు వ్యాఖ్యలు చేశారు. 11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లలేదని.. బాధిత కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించలేదని ఆరోపించారు. ఒక్క రోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే.. సినిమావారంతా ఇంటికి పరామర్శలకు క్యూ కట్టారని.. టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు. ప్రజల రక్షణ తమ బాధ్యత అంటూనే బాధ్యతరహితంగా ప్రవర్తించే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదంటూ సినీ ఇండస్ట్రీని ఘాటుగానే హెచ్చరించారు. కాగా ఏపీలోని అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తున్న పవన్‌కల్యాణ్ సినీ రంగంపై మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో చాలా సుందరమైన ప్రదేశాలున్నాయని, సినిమా పరిశ్రమ ఇక్కడికి వచ్చి సినిమా షూటింగ్‌లు చేయాలని సూచించారు. విదేశాల్లో ఉండే అందమైన ప్రదేశాలు గిరిజన, పల్లె ప్రాంతాల్లోనూ ఉంటాయని తెలిపారు. ఇటువంటి స్థలాల్లో షూటింగ్‌లు చేస్తే గిరిజనులకు ఉపాధి లభిస్తుందని అన్నారు.

# నాకు మానవత్వం లేదనడం సరికాదు



(మొదటి పేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు.సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. తన వ్యవహారశైలిపై వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందంటూ భావోద్వేగానికి గురయ్యారు. అల్లుఅర్జున్ మాట్లాడుతూ, ‘సినిమా రిలీజ్ టైమ్‌లో థియేటర్ యాజమాన్యం, పోలీసులు, మా వాళ్ళు.. ఇలా అందరూ ఓ మంచి ఇంటెన్షన్‌తోనే ఉన్నప్పటికీ అనుకోకుండా ఈ ఘటన జరిగింది. ఇది కావాలని ఎవ్వరూ చేసింది కాదు. ఓ యాక్సిడెంట్ మాత్రమే. అయితే ఈ విషయంలో నాపై చేసినవ్నీ తప్పుడు ఆరోపణలే. నేను థియేటర్ దగ్గర ఎలాంటి రోడ్ షో చేయలేదు. విపరీతమైన జనం కారణంగా థియేటర్‌కి కొంచెం దూరంలో నా కారు ఆగిపోయింది. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు చెబితేనే, నేను బయటకు వచ్చి చేతులు ఊపాను. రేవతి చనిపోయినట్టుగాని, ఆమె కొడుకు చావు బతుకుల్లో ఉన్నట్టుగానీ ఏ పోలీస్ అధికారి నాకు చెప్పలేదు. థియేటర్ బయట చాలా పెద్ద క్రౌడ్ ఉందని, మీరు ఇక్కడ్నుంచి వెళ్తే బాగుంటుందని మా వాళ్ళు చెబితే, వెంటనే అక్కడ్నుంచి వెళ్ళిపోయాను. జరిగిన ఘటన గురించి నాకు తరువాత రోజు తెలిసి, చాలా బాధపడ్డాను. బాధితులను కలవమని మా బన్నీవాసుకి చెప్పాను. నేనూ వెళ్ళాలని సిద్ధమయ్యాను. హాస్పిటల్‌కి వెళ్ళిన బన్నీవాసు అక్కడి పరిస్థితి చెప్పి, నాపై కేసు నమోదు చేశారని చెప్పాడు. దీంతో లీగల్‌గా అక్కడికి వెళ్ళడానికి సాధ్యపడలేదు. అందుకే వెంటనే బాధిత కుటుంబానికి అండగా ఉంటానని చెబుతూ వీడియోని రిలీజ్ చేశా. హాస్పిటల్‌లో ఉన్న బాబు శ్రీతేజ్ పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు మా వాళ్ళతో కనుక్కుంటున్నా. మా నాన్నని, దర్శకుడు సుకుమార్‌ని.. ఇలా మావాళ్ళని పంపాలని ప్రయత్నించా. కానీ కేసు వలన వాళ్ళు హాస్పిటల్‌కి వెళ్ళలేకపోయారు. హాస్పిటల్‌కి మేం వెళ్ళలేనంత మాత్రానా మేం అస్సలు బాధపడటం లేదంటే ఎలా?, నా అభిమానులే కాదు.. ఏ హీరో అభిమానులకూ ఏమైనా జరిగితే వెంటనే ఆదుకుంటా.. ఎంత దూరమైన సరే వెళ్ళి పరామర్శిస్తా.. అలాంటిది నా అభిమాని కుటుంబానికి ఇలా జరిగిందంటే నేనెలా సంతోషంగా ఉంటాను?, అసలు నేను సినిమాలు చేసేదే వాళ్ళ కోసం. థియేటర్లను నేను దేవాలయంగా భావిస్తా. థియేటర్లకి వచ్చే నా అభిమానులకు, ప్రేక్షకులకు వినోదాన్ని అందించాలనేదే నా తపన. థియేటర్ దగ్గర ఘటన జరిగినప్పుడు నా వెంట నా బాబు, పాప ఉన్నారు. ఓ తండ్రిగా నాకూ బాధ్యత తెలుసు. అలాంటిది ఓ తల్లి చనిపోయిందని, బాబు చావు బతుకుల్లో ఉన్నాడని తెలిస్తే నేనెలా బాధ్యతారాహిత్యంగా థియేటర్ నుంచి వెళ్తాను. నేను ఇలా చేశాను, అలా చేశాను.. అంటూ నా వ్యక్తిత్వం గురించి తక్కువ చేస్తూ ఆరోపణలు చేస్తున్నారు. వీటిని నా మనసుకి తీసుకోలేకపోతున్నా. నా సినిమా అనేకాదు గత కొన్నేండ్లుగా అదే థియేటర్‌లో సినిమాలు చూస్తున్నా. పైగా నేను చేసిన సినిమాని తప్పకుండా చూస్తాను. ఎందుకంటే వందల కోట్లు పెట్టి తీసిన సినిమా ఎలా ఉందనే విషయం ముందు నాకు తెలియాలి. ఆ టైమ్‌లో చాలా విషయాలు నేర్చుకుంటాను. మున్ముందు ఇవన్నీ నాకెంతో ఉపయోగపడతాయి. ఆ ఉద్దేశంతోనే నేను థియేటర్‌కి వచ్చి సినిమాని చూశానే తప్ప, ఏదో రోడ్ షో చేయాలని మాత్రం కాదు. పైగా పోలీసులు ఇచ్చిన డైరెక్షన్‌లోనే థియేటర్ లోపలికి వెళ్ళా. అలాంటప్పుడు పర్మిషన్ లేదని నేనెలా అనుకుంటాను?. బాబు శ్రీతేజ్ ట్రీట్‌మెంట్‌కి రెస్పాండ్ అవుతున్నాడని తెలిసి కొంచెం ఊపిరిపీల్చుకున్నా. అతని కుటుంబానికి అండగా ఉండాలని పెద్ద మొత్తంలో ఫిక్స్ డిపాజిట్ చేయాలనుకున్నాం. అలాగే ఫిజియోథెరపీ కూడా చేయించాలని అనుకున్నాం. బాధ్యతగా లేకపోతే ఇవన్నీ ఆలోచించం కదా. ‘పుష్ప2ః సినిమా ప్రపంచవ్యాప్తంగా ఎంతో గొప్పగా ఆడుతుంది. ఎన్నో చోట్ల సక్సెస్‌మీట్ ఫంక్షన్లు చేయాలనుకున్నాం. జరిగిన ఘటన దృష్ట్యా వీటిని వద్దనుకున్నాం. తెలుగువాళ్ళ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని నేను ప్రయత్నం చేస్తుంటే, తప్పుడు ఆరోపణలతో నా వ్యక్తిత్వాన్ని దిగజార్చుతూ మనల్ని మనమే కిందకు లాక్కోవడం బాధగా ఉంది. నాపై చేస్తున్న ఆరోపణలన్ని నూటికి నూరు శాతం అవాస్తవం’ అని చెప్పారు.

# మరోసారి స్వల్ప భూకంపం



తెలుగు రాష్ట్రాల్లో మరోసారి భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేల్‌పై 3.1 మ్యాగ్నిట్యూడ్ తీవ్రతతో శనివారం భూకంపం సంభవించినట్టుగా హైదరాబాద్‌లోని ఎన్‌జీఆర్ఐ వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పశ్చిమ అద్దంకి ప్రాంతంలో కేంద్రీ కృతమైనట్టుగా ప్రకటనలో తెలిపారు. ముండ్లమూరు మండలంలో సుమారు రెండు సెకన్లపాటు భూమి కంపించినట్టుగా స్థానికులు పేర్కొన్నారు. శంకాపురం, తాళ్లూరు, పసుపుగల్లు, మారెళ్ల, వేంపాడు, తూర్పు కంభంపాడు, రామభద్రాపు రం, గంగవరం, వంటి సమీప గ్రామాల్లోనూ భూమి కంపించిందని పేర్కొన్నారు.



## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సీసాలతో యాంటీ బయాటిక్ నిరోధకత!

ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ సీసాల్లోని నానో ప్లాస్టిక్‌లు యాంటీ బయాటిక్ నిరోధకతను పెంచే ప్రమాదం ఉందని మొహాలీలోని సూక్ష్మ శాస్త్ర, సాంకేతిక సంస్థ(ఐఎన్ఎస్‌టీ) శాస్త్రవేత్తలు తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యం, యాంటీ బయాటిక్ నిరోధకతపై ఆందోళనలు పెరుగుతున్న వేళ జర్నల్ నానో స్కేల్‌లో ప్రచురితమైన ఈ కొత్త అధ్యయనం ఇప్పటిదాకా గుర్తించని ప్రజారోగ్య ప్రమాదాన్ని గురించి నొక్కి చెప్పింది. మానవ జీర్ణాశయ వ్యవస్థ(గట్)లోకి నానో ప్లాస్టిక్స్ చేరి సూక్ష్మజీవులతో కలుస్తున్నాయని, ఇవి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని అధ్యయనం తెలిపింది. నానో ప్లాస్టిక్స్ యాంటీ బయాటిక్ నిరోధకత కలిగిన జన్యువులను లాక్టోబాసిల్లస్ అసిడోఫిలస్ లాంటి ప్రయోజకర బాక్టీరియాలోకి చేరుస్తున్నాయని, దీంతో గట్ బ్యాక్టీరియా దెబ్బతింటున్నదని పరిశోధకులు గుర్తించారు. ఫలితంగా ఇన్‌ఫెక్షన్ల ముప్పు పెరుగుతుందని తేల్చారు.



## ఫడ్నవీస్ వద్దే హెూం.. ఏక్ నాథ్ షిండేకు పట్టణాభివృద్ధి..!

మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తన క్యాబినెట్ సహచరులకు శాఖల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశారు. రాష్ట్ర పాలనా వ్యవహారాల్లో కీలకమైన హెూంశాఖ, లా అండ్ జ్యుడిషియరీ శాఖలను తన వద్దే ఉంచుకున్నారు. డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేకు పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖలను కేటాయించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన, పట్టణాభివృద్ధి ప్రణాళికలో ఈ రెండు శాఖలు కీలకం కానున్నాయి. అయితే, సీఎంగా తప్పుకున్నందుకు హెూంశాఖ తనకు ఇవ్వాలని ఏక్ నాథ్ షిండే కోరినట్లు వార్తలొచ్చాయి. మరో డిప్యూటీ సీఎం, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నేత అజిత్ పవార్‌కు ఆర్థికం అండ్ ప్లానింగ్, ఎక్సైజ్ శాఖలను కేటాయించారు. రాష్ట్ర ద్రవ్య విధానం, వనరుల సమీకరణలో ఈ శాఖలు కీలకం. అధికార మహాయుతి భాగస్వామ్య పక్షాలు బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్) నేతలతో సంప్రదింపుల తర్వాత మంత్రులకు సీఎం ఫడ్నవీస్ శాఖలు కేటాయించారు. చంద్రశేఖర్ బవాంకులెకు రెవెన్యూశాఖ, రాధాకృష్ణ విఖె పాటిల్‌కు జల వనరులు, హసన్ ముష్రిఫ్‌కు వైద్య విద్యాశాఖ కేటాయించారు.



## రష్యాలోని ఎత్తైన భవనాలపై డ్రోన్ దాడులు..

రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్లు రష్యాలోని ఎత్తైన భవనాలను ఢీకొట్టి పేలాయి. 2001లో న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ టవర్లను విమానాలు ఢీకొన్న సంఘటనను ఈ దాడి తలపించింది. ఈ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. శనివారం ఉదయం రష్యాలోని కజాన్ నగరంపై డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి చేసింది. రెండు ఎత్తైన భవనాలను రెండు డ్రోన్లు ఢీకొని పేలిపోయాయి. మంటలు చెలరేగడంతో నల్లటి పొగలు దట్టంగా వ్యాపించాయి. కాగా, ఎత్తైన ఆయా భవనాల్లోని నివాసితులను సురక్షితంగా ఖాళీ చేయించినట్లు రష్యా మీడియా తెలిపింది. అయితే ఉక్రెయిన్ డ్రోన్ల దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని పేర్కొంది. ఈ సంఘటన నేపథ్యంలో కజాన్ విమానాశ్రయంలో విమాన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు వెల్లడించింది. మరోవైపు 2001 సెప్టెంబర్ 11న అమెరికాలోని న్యూయార్క్‌లో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోని ట్విన్ టవర్లపై అల్‌ఖైదా ఉగ్రవాదులు దాడులు చేశారు. హైజాక్ చేసిన విమానాలతో ఎత్తైన టవర్ బిల్డింగ్‌లను ఢీకొట్టారు. దీంతో దట్టంగా మంటలు, పొగలు వ్యాపించాయి. అయితే డిసెంబర్ 21న రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి 9/11 ఉగ్రదాడిని తలపించింది.

## ఇస్రో, ఈసా మధ్య ఒప్పందం..

# వ్యోమగాములకు శిక్షణపై సంతకాలు..

వ్యోమగాములకు శిక్షణ, పలు పరిశోధనలకు సంబంధించిన కార్యకలాపాలపై సహకరించేందుకు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తో ఒప్పందంపై సంతకం చేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం పేర్కొంది. ఈ ఒప్పందంపై ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్, ఈసా డైరెక్టర్ జోసెఫ్ అష్‌బాచర్ ఒప్పందంపై సంతకం చేశారు. రెండు సంస్థలు మానవ అన్వేషణ, పరిశోధనల్లో సహకరిస్తాయని ఇస్రో ప్రకటనలో పేర్కొంది. వ్యోమగామి శిక్షణ, ప్రయోగాలు, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో ఈసా సౌకర్యాల వినియోగం, మానవ, బయోమెడికల్ పరిశోధన ప్రయోగాల అమలు, అలాగే విద్య, ప్రజా అవగాహన కార్యకలాపాలు కలిసి పనిచేస్తాయని ఇస్రో తెలిపింది. ఆక్సియం-4 మిషన్‌లో ఇస్రో గగన్‌యాన్, ఈసా వ్యోమగాములు ఉన్నారని ప్రకటనలో పేర్కొంది. ఈ మిషన్‌లో భారత శాస్త్రవేత్తలు చేసిన కొన్ని ఆవిష్కరణలను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉపయోగిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఇస్రో మానవ సహిత స్పేస్ ఫ్లైట్‌కి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని సోమనాథ్ అన్నారు.



భారత్ తన స్వదేశీ అంతరిక్ష కేంద్రం ని సైతం నిర్మించనున్నది. ఈసాతో సహకారానికి కొత్త మార్గాలను తెరవనున్నది. ఇంతలో ఈసా చీఫ్ ఈ ఒప్పందాన్ని రెండు ఏజెన్సీలకు చాలా ముఖ్యమైనదని అభివర్ణించారు. ఈ ఒప్పందం రెండింటి మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. ఆక్సియం-4 మిషన్ కోసం ఉమ్మడి పని పురోగతిపై ఇస్రో, ఈసా చీఫ్‌లు కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ అంతరిక్ష కార్యకలాపాల రంగంలో నిరంతర సహకారాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

# ఎన్‌పీఏల పాపం యూపీఏదే


### ప్రభుత్వంలోని అవినీతే అందుకు కారణం
### వాటి రద్దుపై మోదీ చర్యలు ప్రశంసనీయం
### ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

యూపీఏ ప్రభుత్వ హయాంలోని అవినీతి కారణంగానే బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) పెరిగిపోయాయని రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ఆరోపించారు. ఈ సమస్యను అధిగమించడానికి వాటిని రద్దు చేస్తూ మోదీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన ప్రశంసించారు. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వద్దకు తాను వెళ్లి 'బ్యాంకుల్లో వసూలు కానీ బాకీల నుంచి బయటపడాలి. అవి వసూలు అవ్వకపోతే మనం రుణాలు ఇవ్వలేం. వ్యవస్థను శుభ్రం చేయాలి' అని చెప్పగా, సరే అలాగే ముందుకు సాగండి అని ఆయన అనుమతి ఇచ్చారని అన్నారు. గత యూపీఏ ప్రభుత్వ ఆర్థిక విధానాల కారణంగా పెద్దయెత్తున బ్యాంకుల్లో మొండి బకాయిలు పేరుకుపోయాయన్నారు.'ఆర్థిక సంక్షోభం తర్వాత గతంలో ప్రారంభించిన అనేక ప్రాజెక్టులు ఇబ్బందుల్లో పడ్డాయి. భారత దేశం ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని మించి ఇబ్బందులు ఎదుర్కొంది. యూపీఏ ప్రభుత్వ అవినీతి, కుంభకోణాల కారణంగా ప్రాజెక్టుల అనుమతిలో తీవ్ర జాప్యం ఏర్పడింది. పర్యావరణ అనుమతులు లభించ లేదు. దాంతో ఆర్థిక వ్యవస్థలో ఎన్‌పీఏలు కూడా పేరుకుపోయాయి' అని ఆయన వివరించారు. ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా తన ముందు పాలకులు ఆర్‌బీఐలో రుణాలను మొండి బకాయిలుగా ప్రకటించడంపై మారటోరియంను అనుమతించే విధానాన్ని అమలు చేశారని చెప్పారు. దీని ఫలితంగా బ్యాంకుల్లో మొండి బకాయిలను గుర్తించకుండా ఉంచడంతో అవి పెద్దమొత్తంలో పేరుకుపోయాయన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన మొదటి ఏడాది 2014లోనే మారటోరియాన్ని రద్దు చేశానన్నారు. దాంతో చాలా మొండి బకాయిలు కూడా రద్దయ్యాయన్నారు.



ఇలాంటి ప్రక్షాళన బ్యాంకింగ్ వ్యవస్థకు అవసరమని అన్నారు. ఈ మొండి బకాయిలను బ్యాలెన్స్ షీట్‌ల్లో ప్రతి ఏడాది చూపుకుంటూ పోతే బ్యాంకులు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేవని, కొత్త రుణాలు ఇవ్వలేవని రఘురామ్ రాజన్ అన్నారు. బ్యాంకులు ఖాతాదారులకు ఇచ్చే రుణాన్ని ఆస్తిగా పరిగణిస్తాయి. ఇలా తాము ఇచ్చిన రుణంపై అసలు కానీ, వడ్డీ కానీ వసూలు కాకపోతే బ్యాంకుకు నష్టం కనుక వాటిని నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ)గా పరిగణిస్తాయి. అందుకే వీటిని నియంత్రించడానికి ఆర్‌బీఐ నిత్యం అనేక విధానాలను ప్రవేశపెడుతూ ఉంటుంది. బ్యాంకు రుణ పోర్ట్‌పోలియో చూసినప్పుడు ఈ ఎన్‌పీఏల శాతం తక్కువగా ఉండాలి. ఈ ఎన్‌పీఏల శాతం ఎక్కువగా ఉంటే ఆ బ్యాంకు పరితీరు ఆశాజనకంగా లేదని అర్థం. ఒక పారిశ్రామికవేత్త వెయ్యి కోట్లు రుణం తీసుకుని చెల్లించకపోతే బ్యాంక్ బ్యాలెన్స్ షీట్‌లో ఆ వెయ్యి కోట్లను ఎన్‌పీఏలుగా చూపిస్తారు. ఈ ఎన్‌పీఏల ప్రభావం బ్యాంకు లాభదాయకతపై పడుతుంది. ఎన్‌పీఏల శాతం ఎక్కువగా ఉంటే బ్యాంక్ దివాలా కూడా తీయవచ్చు.

## ఐరాస న్యాయమండలి చైర్‌పర్సన్‌గా జస్టిస్ లోకూర్



ఐక్యరాజ్య సమితి అంతర్గత న్యాయమండలి చైర్‌పర్సన్‌గా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ మదన్ బి లోకూర్ నియమితులయ్యారు. 2028 నవంబర్ 12 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఐరాస సెక్రటరీ జనరల్ గుటెర్రెస్ తెలిపారు. జస్టిస్ లోకూర్ ఫిజీ సుప్రీం కోర్టులోని నాన్ రెసిడెంట్ ప్యానల్‌కు 2019లో జడ్జీగా నియమితులయ్యారు. విదేశీ సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా మన దేశ సుప్రీం కోర్టు న్యాయమూర్తి నియమితులు కావడం అదే ప్రథమం. లోకూర్ 2012లో సుప్రీం కోర్టు జడ్జీగా బాధ్యతలు చేపట్టి 2018 డిసెంబర్ వరకు కొనసాగారు.



## గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు.. 77 మంది మృతి

గాజాపై ఇజ్రాయెల్ సైన్యం మరోసారి భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో గడిచిన 24 గంటల వ్యవధిలోనే 77 మంది పాలస్తీనియన్‌లు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దాంతో ఇప్పటివరకు ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన పాలస్తీనియన్‌ల సంఖ్య 45,206కు పెరిగింది. ఇదిలావుంటే శుక్రవారం సాయంత్రం వెస్ట్ బ్యాంకు ఏరియాలో ఇజ్రాయెల్ దళాలు 25 మందిని అరెస్ట్ చేశాయి. వారిలో ఇద్దరు చిన్నారులు, ఒక ఖైదీ ఉన్నారని ఖైదీల గ్రూప్ తెలిపింది.

## అలప్పుళ రైలులో అగ్ని ప్రమాదం ఇల్లందువాసులు సురక్షితం



అలప్పుళ ఎక్స్‌ప్రెస్ రైలు (13351) కేరళలోని మధుకరై స్టేషన్ వద్ద శనివారం అగ్నిప్రమాదానికి గురైంది. ఈ రైలులో శబరిమలకు వెళ్తున్న తెలంగాణ ఇల్లెందుకు చెందిన 10 మంది అయ్యప్ప మాలాధారులు సురక్షితంగా ఉన్నారు. ఈ రైలు ధనాబాద్ జంక్షన్ నుంచి అలప్పుళ వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. బీ4, బీ5 బోగీల్లో మంటలను గుర్తించిన స్టేషన్ సిబ్బంది వెంటనే రైలును నిలిపేశారు. ప్రయాణికులు కూడా ప్రమాదాన్ని గుర్తించి హుటాహుటిన రైలు నుంచి దిగిపోయారు.

# అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఢిల్లీలో ఆప్‌కు షాక్..!



అసెంబ్లీ ఎన్నికల ముందు దేశ రాజధాని ఢిల్లీ లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలు బల్బీర్ సింగ్, సుఖ్‌బీర్ దలాల్ రాజీనామా చేసి బీజేపీ లో చేరారు. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ, పార్టీ జనరల్ సెక్రెటరీ ఆశీశ్ సూద్, కేంద్ర మంత్రి హర్ష మల్హోత్ర సమక్షంలో ఆ ఇద్దరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బల్బీర్ సింగ్ ఏకంగా ఆరు పర్యాయాలు ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. బీజేపీ ప్రభుత్వం తన సూచనను పరిగణలోకి తీసుకోవడం లేదని, ఢిల్లీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే స్కూళ్లలో పంజాబీ టీచర్‌లను నియమించడం లేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సర్కారు ఏ పనీ సరిగా చేయడం లేదని సుఖ్‌బీర్ దలాల్ విమర్శించారు.

కాగా, ఢిల్లీలో వచ్చే ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బీజేపీ కూడా త్వరలో తమ జాబితాను వెల్లడించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ నుంచి, ముఖ్యమంత్రి అతిషి కల్కాజీ నుంచి, మంత్రులు సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాస్ నుంచి, గోపాల్ రాయ్ బాబర్‌పూర్ నుంచి బరిలో దిగనున్నారు.

# వాయనాడ్‌లో ప్రియాంకాగాంధీ అక్రమంగా గెలిచారు.. కేరళ హైకోర్టులో బీజేపీ అభ్యర్థి పిటిషన్



వాయనాడ్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకాగాంధీ విజయాన్ని బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ కేరళ హైకోర్టులో సవాల్ చేశారు. ప్రియాంక నామినేషన్ పత్రాల్లో తేడాలు ఉన్నాయని, ఆమె కుటుంబ ఆస్తులు కూడా తప్పుగా ఉన్నాయని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. అంతేగాక ప్రియాంకాగాంధీ ఎన్నికల నియమావళిని కూడా ఉల్లంఘించారని ఆరోపించారు. అయితే డిసెంబర్ 23 నుంచి జనవరి 5 వరకు కేరళ హైకోర్టుకు క్రిస్మస్ సెలవులు ఉన్నాయి. సెలవుల అనంతరమే న్యవ పిటిషన్‌ను న్యాయస్థానం విచారించనుంది. వాయనాడ్ ఉప ఎన్నికల్లో ప్రియాంకాగాంధీ దాదాపు 5 లక్షలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలిచారు. అక్రమాలకు పాల్పడటం వల్లే ప్రియాంకాగాంధీ గెలిచారని నవ్య ఆరోపిస్తున్నారు. ఓటర్లను తప్పుదోవ పట్టించారని అన్నారు.



# తెలంగాణ వ్యాప్తంగా త్వరలో "మినీ" ఎన్నికల "సంగ్రామానికి" "కౌంట్ డౌన్" ప్రారంభం

## గడువు ముగియడంతో లక్షా 22వేల పదవులు "ఖాళీ"

## "జాబ్ క్యాలెండర్" దేవుడెరుగు రాజకీయ పదవుల కోసం అప్పుడే "హడావుడి"

## శ్రమించే వారికే "పట్టం" కట్టండి... ఆణిముత్యాలను ఎన్నుకుంటేనే అద్భుత ప్రగతి సాధ్యం

## ప్రజలను కోరిన ప్రముఖ సామాజిక వేత్త సబ్బని వెంకట్



**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**

తాము అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్నటువంటి ప్రభుత్వ పోస్టులన్నింటిని నిర్ణీత కాలంలోగా దశల వారీగా భర్తీ చేస్తామని... దానికంటే ముందుగా ఎప్పట కప్పుడు జాబ్ క్యాలెండర్ ప్రకటించి అందుకు అనుగుణంగా నిరుద్యోగ సమస్యను సాధ్యమైనంత వరకు పరిష్కరించడం కోసం తమ వంతు ప్రయత్నం చేస్తామని కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణలోని నిరుద్యోగ యువతీ యువకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం ఎంతవరకు సఫలీకృతం అయిందో తెలియదు గానీ రాజకీయ నిరుద్యోగుల ఆకాంక్షను నెరవేర్చడం కోసం ప్రభుత్వం నెమ్మది నెమ్మదిగా అడుగులు ముందుకు వేస్తున్నట్లు తెలుస్తోంది. వివిధ రకాల రాజకీయ పదవులకు సంబంధించిన పదవీకాలం గురువారం నాటితో ముగియడంతో తెలంగాణ వ్యాప్తంగా స్థానిక సంస్థలకు సంబంధించిన హడావుడి ఇప్పటికే మొద లైనట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వ హయాంలో గత పదేళ్లలో రెండు దఫాలుగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో వేలాదిమంది రాజకీయ నిరుద్యోగులు పదవులు అలంకరించడం ద్వారా అక్రమంగా పెద్ద ఎత్తున డబ్బు సంపాదించారని... ఆస్తులు కూడ పెట్టారంటు తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఒక్కసారి కనుక పదవిని చేజిక్కించుకున్నట్లయితే జీవితాంతం సరిపోయేంతగా సంపాదించుకోవచ్చుననే భావన సర్వత్ర నెలకొనడం కారణంగా రాజకీయ పదవుల కోసం చదువు సంధ్యలు లేకపోయినప్పటికీ ప్రతి ఒక్కరూ ఈ పరుగు పందెంలో పోరాడడం కోసం పోటీపడుతున్నారు. కేవలం ఒక వార్డు మెంబర్ గా గెలుపొందడం కోసం లేదా ఒక ఎంపీటీసీ సభ్యునిగా ఎన్నిక కావడం కోసం లక్షలకు లక్షలు ఖర్చు చేసే పరిస్థితి దాపురించిందంటే ఈ పదవుల వల్ల ఎంతగానో సంపాదించుకునే అవకాశం ఉంటుందన్న భావన ఏర్పడడం వల్లనే ఈ పదవులపై రోజురోజుకు యువతలో క్రేజ్ అధికమవుతున్నట్లు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. పది సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రాజకీయ పదవులు అనుభవించిన 80 శాతం మంది ఆర్థికంగా బాగా బలపడినట్లు విస్తృతంగా ప్రచారం కావడంతో స్థానిక సంస్థల ఎన్నికలపై రోజురోజుకు ప్రతి ఒక్కరిలో మోజు అధిక మవుతున్నట్లుగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆర్థికంగా ఉన్నవారు కూడా విచ్చలవిడిగా డబ్బు వెదజల్లి పదవులను దక్కించుకుంటున్నారని... ఆర్థికంగా బక్క చిక్కిన వారు భవిష్యత్తు పై ఆశలు పెంచుకొని ఉన్నటువంటి కొద్దో గొప్పో ఆస్తులను విక్రయించి రాజకీయ పదవుల కోసం వెంపర్లాడే పరిస్థితి దాపురించడం శోచనీయమని ప్రముఖ సామాజిక వేత్త... రాజకీయ విశ్లేషకులు... రక్తధాన ప్రధాత అయినటువంటి సబ్బని వెంకట్ శనివారం మీడియాతో పేర్కొన్నారు.

**లక్ష 22 వేల రాజకీయ పదవులు ఖాళీ**

ఐదు సంవత్సరాల క్రితం వివిధ సంస్థలకు జరిగిన ఎన్నికల గడువు దాదాపుగా గురువారం నాటితో ముగియడంతో తెలంగాణ వ్యాప్తంగా లక్ష ఇరవై రెండు వేల 73 రాజకీయ పోస్టులు ఖాళీ కాగా... వీటిని త్వరలో భర్తీ చేయవలసి ఉంది. వాటికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 12,814 మంది సర్పంచులు... 12,814 మంది ఉపసర్పంచులు... 88 వేల 682 మంది వార్డు సభ్యులు...606 మంది మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు...606 మంది మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు...606 మంది మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యులు...5817 మంది ఎంపీటీసీలు... 32 మంది జిల్లా పరిషత్ చైర్మన్లు... 32 మంది జిల్లా పరిషత్ వైస్ చైర్మన్లు... 64 మంది జిల్లా పరిషత్ ల కో ఆప్షన్ సభ్యులు... తమ పదవీకాలం ముగియడంతో బాధ్యతల నుండి తప్పుకోవడం జరిగింది. వీరి స్థానంలో తెలంగాణ వ్యాప్తంగా 1 22073 మంది రాజకీయ నిరుద్యోగులు తమ రాజకీయ భవిష్యత్తును పరీక్షించుకోవడానికి ఖద్దరు చొక్కాలకు పదును పెట్టడం అప్పుడే ప్రారంభించినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ల ప్రక్రియ అనుకోకుండా అడ్డుపడకపోతే త్వరలోనే ఈ రాజకీయ ఖాళీలన్నింటిని త్వరితగతిన భర్తీ చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొంత మేరకు వెనక ముందు ఆలోచన చేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజానీకానికి... మహిళలకు... నిరుద్యోగులకు... వ్యవసాయదారులకు ఇచ్చినటువంటి అతి ముఖ్యమైన హామీలను అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో భారీగా నష్టపోతామనే భావన అధికార పార్టీలో నెలకొందని పలువురు పేర్కొంటున్నారు. రుణమాఫీ తర్వాత కొంత సమయం ఇచ్చి ఆర్థిక పరిస్థితిని చక్కబెట్టుకున్న తర్వాత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలనేది రేవంత్ రెడ్డి అభిప్రాయంగా కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.

**ఊపందుకోనున్న పార్టీ ఫిరాయింపులు?**

స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే సమయం సమీపించే లోగా తెలంగాణ వ్యాప్తంగా పార్టీ ఫిరాయింపులు ఊపందుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలలో... ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కెసిఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి దారుణంగా పరాజయం పాలవడంతో ఆ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున ఇతర పార్టీలలో చేరే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ తో పోటాపోటీగా సీట్లు గెలవడంతో భారతీయ జనతా పార్టీలోకి కూడా టిఆర్ఎస్ నుండి అధికంగా వలసలు ఉండవచ్చునని ప్రచారం ఊపందుకుంది. మరీ ముఖ్యంగా చెప్పాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉండవచ్చునని సమాచారం. స్థానికంగా ఉన్నటువంటి పరిస్థితులను బేరిజు వేసుకొని ఏ పార్టీలో చేరితే వచ్చే లోకల్ బాడీ ఎన్నికలలో విజయం సాధిస్తామో అనే విషయం ఆలోచించుకున్న తర్వాతనే ఆశావాహులు ముందడుగు వేసే సూచనలు కనిపిస్తున్నాయి. గత ఐదు సంవత్సరాలుగా పనిచేసిన స్థానిక నేతల పట్ల ప్రజానీకంలో తీవ్ర వ్యతిరేకత ఉండడంతో మాజీలంతా తమ బంధువులను లేదా కుమారులను లేదా తమ సతీమణులను రంగంలోకి దించాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే తమపై ఎవరెవరు పోటీ చేస్తున్నారు... ఎవరెవరి ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది... తాను ఎంత మేరకు ఆర్థికంగా సిద్ధం కావాలి అనే అంశాలపై ఆశావాహులు ఇప్పటినుండే దృష్టి సారిస్తున్నట్లు సమాచారం.

**త్వరలో మరో 15 414 మంది రాజకీయ నాయకులు రిటైర్డ్?**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని... ఆ తర్వాతనే రాజకీయ పదవులను భర్తీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. ఆరు నెలల వరకు ప్రభుత్వం ఈ విషయంలో కాలయాపన చేసినట్లయితే మరికొన్ని పదవులు ఖాళీ కాబోతున్నట్లు సమాచారం. 980 మంది సింగిల్ విండో చైర్మన్లు... 980 మంది సింగిల్ విండో వైస్ చైర్మన్లు... 12 740 మంది సింగిల్ విండో డైరెక్టర్లు... 128 మంది మున్సిపల్ చైర్మన్లు... 128 మంది మున్సిపల్ వైస్ చైర్మన్లు... 384 మంది మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు... 37 మంది కార్పొరేషన్ చైర్మన్లు... 37 మంది కార్పొరేషన్ వైస్ చైర్మన్లు 2025 ఫిబ్రవరి నాటికి పదవీచ్యుతులు కాబోతున్నట్లు సమాచారం. మొత్తంగా కలిపి చూస్తే 1,37,587 మంది తమ పదవుల నుండి వైదొలగనున్నారు.

**"ఆణిముత్యాల" లాంటి యువతను గెలిపించండి**

**ఓటర్లకు ప్రముఖ "సామాజికవేత్త" సబ్బని వెంకట్ పిలుపు**

ప్రజల ఆకాంక్షలకు... ఆశయాలకు అనుగుణంగా పనిచేసే వారికి... అభివృద్ధి కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేసే యువతను రానున్న అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించడానికి ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రముఖ సామాజికవేత్త... రాష్ట్రస్థాయి రాజకీయ విశ్లేషకులు అయినటువంటి సబ్బని వెంకట్ పిలుపునిచ్చారు. ఓటు అనే అస్త్రం ప్రయోగించడానికి ప్రతి ఒక్కరికి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే అవకాశం లభిస్తుందని... ప్రలోభాలకు లోనై అంది వచ్చిన చక్కటి అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్నట్లయితే రాజకీయ వ్యవస్థలో ఆశించిన ఫలితాలు రాబోవు అన్న నగ్న సత్యాన్ని ప్రతి ఓటరు గుర్తుంచుకోవాలని సబ్బని వెంకట్ హితవు పలికారు. గాంధీజీ కలలుగన్న గ్రామ సీమలు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోవాలన్నను... పల్లెలు అన్ని విధాలుగా కళకళలాడాలన్నను సరియైన నాయకుడిని మనం ఎంచుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుందని వెంకట్ గుర్తు చేశారు. ఎవరికి ఓటు వేస్తే మన ఆశలు నెరవేరుతాయో... మన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయో ఒకటికి పదిసార్లు ఆలోచించి "ఆణిముత్యాల" లాంటి యువతను తమ ప్రతినిధులుగా ఎన్నుకోవలసిందిగా సబ్బనీ వెంకట్ పిలుపునిచ్చారు. ఎవరో వస్తారని... ఏదో చేస్తారని ఆశించకుండా... ఆత్మసాక్షిగా మనం తీసుకునే నిర్ణయమే అంతిమంగా మనను కాపాడుతుందనే విషయాన్ని ఓటర్లు గమనిస్తే బాగుంటుందని వెంకట్ అభిప్రాయపడ్డారు. తాత్కాలిక హామీలకు... తాత్కాలిక ప్రలోభాలకు లొంగిపోకుండా... ముందు చూపుతో ఓటు వేయాలని ఆయన మరి మరి విజ్ఞప్తి చేశారు.



## మంచాల తిరుపతి మరణం తీరనిలోటు

### సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర నాయకులు మంచాల వెంకటస్వామి

**(ప్రజా తీర్పు విలేఖరి) భీమదేవరపల్లి డిసెంబర్ :21**

మంచాల తిరుపతి మరణం తమ కుటుంబం తో పాటుగా సిపిఐ పార్టీకి తీరని లోటని తిరుపతి సోదరుడు, వంగర మాజీ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర నాయకులు మంచాల వెంకటస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన సిపిఐ నాయకుడు మంచాల తిరుపతి సంస్మరణ సభ సిపిఐ మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం వంగరలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచాల తిరుపతి మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు అరకాల అజయ్ కుమార్ మాట్లాడుతూ మంచాల తిరుపతి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బిజిగిరి శ్రీనివాస్ , సిపిఐ హనుమకొండ కరీంనగర్ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మర్రి వెంకటస్వామి జెఏసి నాయకులు కవ్వా లక్ష్మారెడ్డి దేగల సారయ్య రేణిగుంట్ల బిక్షపతి మాట్ల వెంకటస్వామి సీనియర్ జర్నలిస్టులు తాళ్లపల్లి సురేందర్ కొలుగురి శ్రీనివాస్ మాడుగుల రాజకుమార్ రమేష్ లతోపాటు తదితరులు

## పోక్సో కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**(ప్రజా తీర్పు విలేకరి) భీమదేవరపల్లి, డిసెంబర్ 21:**

బాలికను వేధించిన కేసు లో ఇద్దరు వ్యక్తులపై ఫోక్స్ కేసు శనివారం నమోదు చేసినట్లు ముక్కనూర్ ఎస్సై సాయి బాబు తెలిపారు. బొల్లనపల్లి కి చెందిన ప్రతిపాక రాజ్ కుమార్ తో పాటుగా గట్లనర్సింగాపూర్ చెందిన రేసు అనిల్ ను ను రిమాండ్ చేసినట్టు ముల్కనూర్ ఎస్సై తెలిపినారు.



## ఫ్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డు అందుకున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్

### గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్ చిట్టుమల్ల.

ఆసియా టు డే ఇండియా సంస్థ వైద్యరంగంలో ఉత్తమ అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్‌కు ప్రతి సంవత్సరం అందజేసే ఫ్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డును కరీంనగర్‌లోని శ్రీసాయి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్‌కు 2024 సంవత్సరానికిగాను లభించింది. ఈ అవార్డుల ప్రధానోత్సవం శనివారం హైదరాబాద్‌లో ఆ సంస్థ నిర్వహించగా శ్రీసాయి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ చైర్మెన్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ చిట్టుమల్ల, మాజీ మంత్రి, బీజేపీ నాయకులు ఈటల రాజేందర్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సమక్షంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. వైద్యరంగంలో ఆధునిక చికిత్సలని ముఖ్యంగా మినిమల్ ఇన్వాసీవ్ సర్జరీ (లాపరోస్కోపిక్, లేజర్ సర్జరీ) ని మారుమూల ప్రాంతంలోని పేద ప్రజలకు ప్రదీప్‌కుమార్ అందిచడం అభినందనీయమని ఈ సందర్భంగా గవర్నర్ ఆయనను అభినందించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ముఖ్య కార్యానిర్వాహణాధికారి డాక్టర్. కంచన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోదాం నీ జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆకస్మిక తనిఖీ చేశారు,

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,**

శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ ప్రక్కన గల ఈవిఎం గోదాం నీ జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆకస్మిక తనిఖీ చేశారు. గోదాం చుట్టూ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలిస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరివాహక ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు. ప్రతి 3నెలల కి ఒకసారి రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి గోదాం స్ట్రాంగ్ రూం తలుపులు తెరిచి లోపల అన్నింటిని చెక్ చేసి మళ్ళీ సీల్ వెయ్యాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఏఓ అబ్దుల్ రహమాన్ తదితరులు ఉన్నారు.




## ప్రోహిబిటెడ్‌లో ఉన్న భూములను పట్టగా మార్చాలి

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి శానకొండ శ్రవణ్

**కొప్పరపు రాజు రెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి బెజ్జంకి**



పేద ప్రజలు భూమి కొనుక్కోలేని స్థితిలో ఉన్న ప్రజల కొరకు ప్రభుత్వం ఒక ఎకరం నుండిమూడు ఎకరాల వరకు భూమి పంపిణీ చేసి వ్యవసాయం చేసుకొని ఆర్థికంగా ఎదగడానికి బ్రతకడానికి అవకాశాలు కల్పించాయి. కానీ2014 లో అధికారంలోకి వచ్చిన బిఆర్ ఎస్ ప్రభుత్వం అట్టి అసైన్డ్ భూములను ధరణి సంస్థ కు అట్టి భూములపై హక్కులు ఉన్న దళిత,బీసీ రైతుల భూములను ప్రోహిబిటెడ్ లో మార్చిఅట్టి భూములను ఆన్లైన్ లో కనిపించకుండా చేశారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి చానగొండ శ్రవణ్ కుమార్ ఆరోపించారు. పంట రుణం తీసుకోకుండా పోయారని ఇట్టి భూముల యజమానుల బాధను గుర్తించిన ఎంఎల్ ఏ రైతుల భూములను ప్రోహిబిటెడ్ కాలం నుంచి పట్టా భూములుగా మార్చాలని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వానికి విన్నవించడం ద్వారా ఎంతో మంది రైతులకు అండగా నిలిచారన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ స్పీకర్ పోడియం పైకి బిఆర్ ఎస్ ఎంఎల్ ఏలు ప్రవర్తించిన తీరు సరిగా లేదు. ఏ ప్రభుత్వంలో అయిన స్పీకర్ ను, ముఖ్యమంత్రి మొదలుకొని ఎంఎల్ ఏ గౌరవించాల్సిందే నని,బిఆర్ ఎస్ పార్టీ ఎంఎల్ ఏ లు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం హయాంలో దళిత,బీసీ ప్రజలను పట్టించు కోలేదన్నారు .దళిత బంధు బీసీ బంధు పేరుతో ఎంతో మందిని మోసం చేసింది విమర్శించారు.

## నేడే హనుమత్ చాలీసా పారాయణం

**(ప్రజా తీర్పు విలేకరి)**

**భీమదేవరపల్లి, డిసెంబర్ 21:**

మండలం లోని కొప్పూర్ హనుమత్ పురి లో ఆదివారం జరిగే హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ఛైర్మన్ కాసం రమేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా మహిళా మణులతో కోలాట ప్రదర్శన నిర్వహించనున్నట్లు వివరించారు. ఇందులో మాజీ సర్పంచ్ గద్ద రాజమని సమ్మయ్య, సంపత్, రమాదేవి తదితరులున్నారు.



# విలీన గ్రామాలే అభివృద్ధికి నోచుకోలేదు..

## కొత్తగా 6 గ్రామాలను కార్పొరేషన్లో కలపడం ఎందుకు..?

## ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాము..

## బిజెపి కార్పొరేటర్ శ్రీనివాస్

**కరీంనగర్, డిసెంబర్, 20**

కరీంనగర్ నగరపాలక సంస్థలో గతంలో విలీనం చేసుకున్న 8 గ్రామాలు నేటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఆయా గ్రామాల ప్రజలకు కనీసం తాగునీటి సదుపాయం కూడా కల్పించలేని దుస్థితిలో మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నప్పుడు, కొత్తగా ఆరు గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయడం అన్యాయమని, బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా 6 విలీన గ్రామాలను కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటన చేసిన దరిమిల దానిని వ్యతిరేకిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ తీర్మానం పెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలు నేటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోవడం లేదని, విలీన గ్రామాలలో కనీస అవసరాలైన స్ట్రీట్ లైట్స్, మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం జరగలేదన్నారు. గతంలో కార్పొరేషన్ లో విలీనమై డివిజన్లలో అంతర్భాగంగా మారిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి , ఆ ప్రాంతాలు అభివృద్ధి చేసిన తర్వాతే కొత్తగా గ్రామాల విలీనం చేయాలన్నారు.





**కరీంనగర్ స్మార్ట్ 'సిటీ'గా కనిపిస్తుందా..!? గుండె మీద చేయి వేసుకుని చెప్పండి..?**

**అధికారుల నిర్లక్ష్యంతో స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాలపరమైంది...**

**స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎప్పుడైనా కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా..?**

**మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్...**

కేంద్ర ప్రభుత్వం మంచి ఆలోచనతో కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా ఎంపిక చేస్తే... పనులన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయాయి.. అసలు కరీంనగర్ స్మార్ట్ సిటీగా కన్పిస్తోందా? గుండె మీద చేయి వేసుకుని చెప్పండని కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ శనివారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు.. సమావేశంలో కార్పొరేటర్ శ్రీదేవి అనేక అంశాలను లేవనెత్తి మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాల పరమైందని, స్మార్ట్ సిటీ పనులన్నీ ఎక్కడిక్కడ ఆగిపోయాయన్నారు. కరీంనగర్లో జరుగుతున్న అభివృద్ధి పనుల నిధులు ఒకరేమో సీడీఎఫ్ నిధులంటారు. ఇంకొకరేమో స్మార్ట్ సిటీ ఫండ్స్ అంటారని ,అసలు స్మార్ట్ సిటీ స్కీం కింద ఎన్ని నిధులు కేటాయించారు? ఏయే పనులకు ఎంతెంత ఖర్చు చేశారు? వాటి పురోగతి ఏమిటి? తమకు పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు అనేక వార్తలొచ్చాయని, బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే సీడీఎఫ్ నిధులు ఎన్ని మంజూరయ్యాయి? వాటిని ఏయే పనులకు వినియోగించారు? ఎంత ఖర్చు చేశారు?.. పూర్తి వివరాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎన్నడైనా కరీంనగర్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా అని ప్రశ్నించారు. ఇకనైనకార్పొరేటర్లకు బ్యాచ్ ల వారీగా స్మార్ట్ సిటీ, సీడీఎఫ్ నిధులు, పనుల పురోగతిపై ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించాలని ఆమె కోరారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం...

## పాల్గొన్న శ్రీరాములు అందెల

**మహేశ్వరం నియోజకవర్గం**
**(ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

మహేశ్వరం మండల్ పెద్దపులి నాగారం గ్రామంలో కుండే కుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్‌లి గారు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్ గారు, మహేశ్వరం మండల్ మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, డబిల్ గుడా మాజీ సర్పంచ్ శంకర్, కొత్తగూడెం మాజీ సర్పంచ్ సాద మల్లా రెడ్డి, మండల్ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బీజేవైఎం నాయకులు కుండే సురేష్, భరత్, రాఘవేందర్, మహేందర్, మంత్రి ముత్యం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఆధునిక పద్ధతులలో సంప్రదాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 21)**

జాతీయ ఆహార భద్రత పథకం-2024, కింద జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న కార్యాచరణ పై శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆధునిక పద్ధతుల ద్వారా సాంప్రదాయ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో వరి, జొన్న, నూనె గింజలు, పప్పు ధాన్యముల విస్తీర్ణం పెంచాలని, అలాగే అధిక దిగుబడులు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకుగాను కార్యాచరణ అమలుకు కోటి రూపాయల నివేదిక ఆమోదించడం జరిగిందన్నారు. కృత్రిమ ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం దెబ్బ తినడంతో పాటు, వాటి ద్వారా పండిన పంటలు అనేక రకాల వ్యాధులకు కారణమవుతాయని తెలిపారు. ఇప్పటికే ప్రజలంతా సేంద్రీయ ఉత్పత్తుల వైపు మల్లుతున్నారని తెలిపారు. సహజ సిద్ధ ఎరువులతో పండించిన పంటలకు విపణిలో మంచి గిరాకీ ఉందన్నారు. రైతులందరికీ సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యంపై అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి, సహజ సిద్ధ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. వేప నూనెను పంటల ఎరువుగా విరివిగా ఉపయోగించడం వల్ల అధిక దిగుబడులు సాధించి, లాభాలు పొందవచ్చునన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా స్వయం సంఘాల వారిచే ఈ వేప నూనె తయారీ ప్రారంభించి ఇరువర్గాలు లాభం పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్న రైతులను గుర్తించి, సంఘాలను ఏర్పాటు చేసి లబ్ధి పొందే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న మరింత మంది రైతులను గుర్తించి, 'రైతుల ద్వారా రైతులకు అవగాహన' అనే విధానం ద్వారా సేంద్రియ పంటలను సాగుపై అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలకు ఆసక్తి ఉన్న రైతులను తీసుకెళ్లి మెలకువలను నేర్పాలని, సేంద్రియ పద్ధతుల్లో చిరుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహించాలాన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లలో సేంద్రియ ఉత్పత్తుల ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం కడెం వ్యవసాయ శాఖ విత్తన ఉత్పత్తి కేంద్రానికి మంజూరైనా పట్టా పాస్ బుక్ ను అధికారులకు అందజేస్తున్న జిల్లా కలెక్టర్. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మార్క్ ఫైడ్ డిఎం ప్రవీణ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 21)**

నిర్మల్ కలెక్టరేట్ తన ఛాంబర్ లోశనివారం అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రెవెన్యూ, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక త్రవ్వకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దారులు ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఇండ్ల నిర్మాణ అనుమతులు పంచాయతీ కార్యదర్శుల ద్వారా మంజూరు చేసి ఆ నిర్మాణాలకు అవసరమగు ఇసుకకు పంచాయతీ కార్యదర్శుల ద్వారా అనుమతులు ఇప్పించాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నీఘా ఉంచాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు పోలీసు శాఖ వారి సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. ఇసుకతోపాటు మొరం అక్రమ రవాణా నూ పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి మైన్స్ రవీందర్, డిపిఓ శ్రీనివాస్, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి లు, తహసిల్దార్ లు, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డికి ఎస్పీగా పదోన్నతి

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ లో అడిషనల్ డీసీపీ శాంతిభద్రతలుగా విధులు నిర్వహిస్తున్న యస్. మల్లారెడ్డి కి ఎస్పీగా పదవున్నతి పై రాచకొండ ట్రాఫిక్ డిసిపి గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఎస్పీ మల్లారెడ్డి కి , ఈరోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ శాలువతో సన్మానించి మెమొంటో అందజేసి మా వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ మాట్లాడుతూ మల్లారెడ్డి అడిషనల్ డీసీపీగా 02-08-2023 నుండి ఈరోజు వరకు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ లో విధులు నిర్వహించడం జరిగిందన్నారు. విధినిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ మంచి గుర్తింపు పొందడం జరిగిందన్నారు.పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని, అప్పగించిన పనులను సమర్ధవంతంగా నిర్వహించే అధికారులు విధుల్లో రాణిస్తారని పోలీస్ కమిషనర్ మేడమ్ తెలిపారు.ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, మరియు ఇన్స్పెక్టర్లు, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్లు మహమ్మద్ ఫయాజుద్దీన్, మహమ్మద్ అబ్దుల్ ఆజాద్, సీసీ నితిన్ రెడ్డి, కమిషనర్ కార్యాలయ సిబ్బంది, ఘనంగా సన్మానించడం జరిగింది.



# అర్హత ప్రామాణికంగా పథకాలు అమలు : బండి రమేష్

**కూకట్పల్ల, డిసెంబర్ 21, (ప్రజాతీర్పు) :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పరిపాలనకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు అడుగుఅడుగున బ్రహ్మరథం పడుతున్నారని, రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా పథకాలు అమలు చేస్తు, రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావిస్తూ ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నారని బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్116 చెందిన జైనథ్ సుల్తానా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 32,500 రూపాయలు చెక్ మంజురు అయినవి. అట్టి చెక్కును బండి రమేష్ చేతులమీదుగా శనివారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, అస్లాం, రాజేందర్, కిట్టు, నరేందర్, అరుణ్, పర్వేజ్, రవి తదితరులు పాల్గొన్నారు.



# కెపిహెచ్ బి రమ్య గ్రౌండ్ లో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**కూకట్ పల్లి,డిసెంబర్ 21(ప్రజాతీర్పు)**

వైఎస్సార్సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వారి జన్మదిన సందర్భంగా వై.యస్. జగనన్న అభిమాన సంఘం కె.పీ.హెచ్.బి. కాలనీ ఆధ్వర్యంలో జన్మదిన కార్యక్రమాలు, రమ్య గ్రౌండ్స్, హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వై. శివరామిరెడ్డి ఎమ్మెల్సీ, గడికోట శ్రీకాంత్ రెడ్డి మాజీ మంత్రివర్యులు, గోరంట్ల మాధవ్ మాజీ ఎంపీ, వేంపల్లి సతీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ, చల్లా మధుసూదన్ రెడ్డి, సునీల్ రెడ్డి ఐటీవింగ్ ప్రెసిడెంట్, వైఎస్ఆర్సిపి ఇంటర్ ఫోరం అధ్యక్షులు వై. ఈశ్వరప్రసాద్ రెడ్డి, ఎస్.వి.ఎస్.రెడ్డి, సినీ నటి శ్యామల పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్టింగ్, మెగా రక్తదానం, ఐదువేల మందికి అన్నదానం, భారీ ర్యాలీ నిర్వహించారు. అతిథులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి వారి యొక్క గొప్పతనాన్ని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి కొనియాడారు జగన్మోహన్ రెడ్డి వారు మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సినటువంటి ఆవశ్యకత గురించి చెబుతూ మళ్లీ మనం తప్పకుండా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని గాలి రెడ్డి, శేష సేనా రెడ్డి, జిఎల్ఎన్ రెడ్డి, శివారెడ్డి, మధుసూదన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, గౌతమ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనిమి రెడ్డి, సుధాకర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, జగదీష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రాంరెడ్డి, టీఎల్ ఆర్, అమర్నాథ్ రెడ్డి తదితరులు నిర్వహించారు.



## ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజాతీర్పు ప్రతినిధి (సందీప్) డిసెంబర్ 21**

ఐడిఓసి కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సెమీ క్రిస్టమస్ కేక్ ను కలెక్టర్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషానికి, త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటామన్నారు. క్రీస్తు జీవనగమనం అందరికీ ఆచరణీయమని అన్నారు. క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు బోధనలు మంచి మార్గంలో నడిపిస్తాయన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, ఏవో రమాదేవి మరియు కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు CMRF ఆసరా: KLR

### కాంగ్రెస్ ప్రభుత్వంలో పెరిగిన దరఖాస్తులు

### నేరుగా రోగుల ఖాతాల్లో జమ చేస్తున్న సర్కార్

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి).**

పేద రోగులు కార్పొరేట్ వైద్యం చేయించుకున్న తర్వాత CMRF వారికి చేయూత నందిస్తూ ఆర్థికంగా సహాయ పడుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పలువురు రోగులు లబ్ధిదారులకు వచ్చిన CMRF చెక్కులను KLR తుక్కుగూడ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.... బ్రోకర్స్ లేకుండా నేరుగా రోగులకు, వారి కుటుంబ సభ్యులకు బ్యాంకు ఖాతాల్లో సీఎం రేవంత్ రెడ్డి గారి సర్కార్ జమ చేస్తుందని తెలిపారు. వైద్య ఖర్చులతో సతమతం అవుతున్న వారికి కొద్దిగా సాంత్వన చేకూర్చుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోగుల పట్ల మానవతా దృక్పథంతో సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందిస్తున్నామని కిచ్చెన్న చెప్పారు. గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో CMRF దరఖాస్తులు రెట్టింపు అయ్యాయని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. తన తుక్కుగూడ కార్యాలయంలో నిరంతరం CMRF ఫైల్స్ చూసేందుకు.. వైద్య సహాయం కోసం వచ్చే వారి కోసం ప్రత్యేకంగా డెస్క్ ఏర్పాటు చేశామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్ అధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమలకు భూమి పూజ

**ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని 26వ వార్డులో శనివారం అభివృద్ధి పనులకు మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ప్లాన్, నాన్ ప్లాన్ కింద సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం, ఇతర నిర్మాణ అభివృద్ధి పనుల కోసం రూ. ఐదు లక్షలు మంజూరు కాగా.. పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో 26వ వార్డు అభివృద్ధి, సంక్షేమంలో ముందుందని పేర్కొన్నారు. వార్డు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు స్థానిక కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి చేస్తున్న కృషిని ప్రశంసించారు. నిరంతరం వార్డు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటున్న కౌన్సిలర్ దంపతులకు ఈ సందర్భంగా వార్డు ప్రజలు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సాంబరాజు, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్, వార్డు ప్రజలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్‌పై కేసుపెట్టే దమ్ము ఎక్కడి నుండి వచ్చింది?

### ప్రజా విశ్వాసం కోల్పోయిన రేవంత్ రెడ్డి గద్దె దిగాల్సిందే!

### కేటీఆర్ పై పెట్టిన కేసులను తక్షణమే తొలగించండి

### ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ డిమాండ్

**తిరునగిరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**



సంవత్సరకాలం పూర్తికాకముందే రాష్ట్రంలో అధికారం చలాయిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా విశ్వశాన్ని కోల్పోయిందని... ఏ వర్గం కూడా కాంగ్రెస్ పాలనలో సంతృప్తికరంగా లేదని... ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని ఈ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయడం లేదని తెలంగాణ రాష్ట్ర సమితి సీనియర్ నేత.... ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం హుజూరాబాద్ శాసనసభ్యులైనా పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్... హుజరాబాద్ మండల శాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు సంఘం ఐలయ్య తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండ శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డదారులను తొక్కిందని... ఏమాత్రం ఆచరణ సాధ్యం కానీ హామీలను గుప్పించి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడని శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల సమయంలో దాదాపు 420 హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరకాలం పూర్తి అవుతున్నప్పటికీ ఇచ్చిన హామీల గురించి ఏమాత్రం సమాధానం చెప్పడం లేదని... అమలు కాని హామీల గురించి ప్రశ్నించే నేతలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసులు నమోదు చేస్తూ ప్రతిపక్ష నేతలను భయభ్రాంతులకు గురిచేస్తుండడాన్ని తెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తున్నదని బండ శ్రీనివాస్ గుర్తు చేశారు. ప్రభుత్వ తప్పిదాల గురించి... ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల గురించి ప్రతిరోజు... ప్రతి నిమిషం ప్రశ్నిస్తున్న టిఆర్ఎస్ అగ్రనేత... మాజీ మంత్రివర్యులు అయినటువంటి కల్వకుంట్ల తారక రామారావు పై తాజాగా కక్షపూరిత చర్యలలో భాగంగా పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని... లేదు పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలతో పాటు... నియోజకవర్గ మండల స్థాయిలలో ఉద్యమాలు చేపట్టడానికి తెలంగాణ రాష్ట్ర సమితి ఒక నిర్ణయం తీసుకుంటుందని శ్రీనివాస్ హెచ్చరించారు. కేసులు పెట్టినంత మాత్రాన టిఆర్ఎస్ నేతలు.. కార్యకర్తలు భయపడి ఇంట్లో కూర్చుంటారని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే పప్పులో కాలేసినట్లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్న ప్రతి సందర్భంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నదని... ప్రజల ఆలోచనలు పక్కదారి పట్టించడంలో ఈ ప్రభుత్వం ఎంతో ముందంజలో ఉందని ఆయన తీయబడ్డారు. రైతుల రుణమాఫీ గురించి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఇంతవరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయనేలేదని... సాంకేతిక కారణాలతో రుణమాఫీ పొందని వారి గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని... ఎక్కడ తప్పు జరిగిందో గుర్తించి రుణమాఫీ పొందని వారికి కూడా త్వరలో పార్టీ డబ్బులు అందజేస్తామని ప్రకటించడం తప్ప నెలలు గడుస్తున్న అన్యాయానికి గురైన రైతుల కుటుంబాలకు ఇంతవరకు రుణమాఫీ చేయకపోవడం వారిని మోసగించడమే అవుతుందని బండ శ్రీనివాస్ ఆరోపించారు. సాంకేతిక కారణాలు చూపిస్తూ ఇంకెన్నాళ్లు రాష్ట్ర వ్యవసాయదారులను మోసగిస్తారో తమ పార్టీ గమనిస్తూనే ఉంటుందని... మరికొంత కాలం వేచి చూసిన తర్వాత ప్రభుత్వ విధానాల్లో రైతులకు అనుకూలమైన మార్పులు రాకపోతే తమ పార్టీ గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రైతు అనుకూల ఉద్యమాలకు శ్రీకారం చుట్టక తప్పదని బండ హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్షపూరితమైన చర్యలకు స్వస్తి చెప్పాలని... ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన నాయకులను కట్టడి చేయడం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విశ్వ ప్రయత్న చేస్తున్నదని... ఎన్ని ఇబ్బందులు కల్పించినప్పటికీ రోజు రోజుకు తెలంగాణలో తమ పార్టీ పుంజుకుంటూనే ఉందని... ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు జరిగినట్లయితే భారీ మెజారిటీతో కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి తీసుకురావడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామునిపై కేసులు పెడితే టిఆర్ఎస్ శ్రేణులు భయభ్రాంతులకు గురవుతారని... ఆ పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా తయారవుతుందనే భ్రమలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసుల విధానాలకు తెరతీసిందని... ప్రభుత్వం భావించినట్లుగా తమ నేతలపై కేసులు పెడితే భయపడి ఇంట్లో కూర్చునే కార్యకర్తలు టిఆర్ఎస్ లో ఒక్కరు కూడా లేరని... తమది క్రమశిక్షణ కలిగిన పార్టీ అని... పోరాడడమే తప్ప వెనుక వేసే ప్రశ్న లేదని... ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కూడా ఎంత త్వరగా గమనిస్తే అంత మంచిదని శ్రీనివాస్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత... మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అధికారంలో కొనసాగిన 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రైతులను రాజుల మాదిరిగా చూసుకోవడమే కాకుండా.... ప్రతి రైతును రాజుగా తీర్చిదిద్దాలని అనుక్షణం శ్రమించారని బండ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మోసపూరితమైన హామీల వల్ల ఎంతగా నష్టపోయామో సంవత్సర కాలం గడవకముందే రాష్ట్ర రైతాంగానికి అర్థమైందని ఆయన పేర్కొన్నారు. అలాగే లగచర్ల సంఘటనలో వ్యవసాయదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంకెళ్లు వేయడం దారుణమైన విషయమని... ఈ ఒక్క చర్య ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తున్నదో రాష్ట్ర రైతాంగానికి పూర్తిగా అర్థమయిపోయిందని... లగచర్ల ప్రాంత రైతులు భూములు ఇవ్వమని చెప్పినందుకే కక్షపూరితంగా కేసులు పెట్టి 35 రోజులపాటు వారిని జైలులో పెట్టి వేధిస్తోందని బండ శ్రీనివాస్ ధ్వజమెత్తారు. గురుకులాల్లో విషపూరిత ఆహారం తింటూ రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒకచోట విద్యార్థులు ఆసుపత్రుల పాలు అవుతున్నప్పటికీ ఈ ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నదని... హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏమాత్రం కనికరం లేకుండా పోయిందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్ గ్యారంటీలను... 420 హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నింటిని విస్మరించి ప్రజలను మోసగించిన విషయం తెలిసినప్పటికీ విజయోత్సవాలను జరుపుకోవడం సిగ్గుచేటుగా ఉందని ఆయన దుయ్యబట్టారు. ప్రజా పాలన సంబరాల పేరుతో ఈ ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నదని... ఒకవేళ అక్రమంగా తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కనుక అరెస్టు చేసినట్లయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏ ఒక్క నాయకుడిని గ్రామాలలో... మండలాలలో... జిల్లా కేంద్రాలలో తిరగనివ్వబోమని బండ ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్.... కౌన్సిలర్లు కేసి రెడ్డి లావణ్య నరసింహారెడ్డి... బాలకిషన్..మారెపల్లి సుశీల... ముక్క రమేష్... టిఆర్ఎస్ ముఖ్య నాయకులు చింత శ్రీనివాస్... తోగరు శివ సంపంగి రాజేందర్ కుమార్ యాదవ్ రమేష్ యాదవ్ దిల్ శ్రీనివాస్ మోరే మధు రేణుక తదితరులు పాల్గొన్నారు.

# 2 రోజు సీఆర్టిల సమ్మెకు మద్దతు తెలిపిన పలు సంఘ నాయకులు

### కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజాతీర్పు ప్రతినిధి (సందీప్) డిసెంబర్ 21**

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఆరు నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ సీఆర్టీలు చేస్తున్న సమ్మె 2 రోజుకు చేరుకుంది. ఐటీడీఏ ముందు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 2వ రోజు సమ్మెలో ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఆర్టి ఉపాధ్యాయుల డిమాండ్ లైన రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 2100 మంది ఏదైనా ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేసి, 61 సంవత్సరాలతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించాలని, అర్హత కలిగిన వారిని రెగ్యులరైజేషన్ చేయాలని, 6 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్సీయల్ ఉపాధ్యాయ సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టిపిఆర్టీయూ వ్యవస్థాపకులు టిపిపిఎస్సి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్, టిపిఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రవి, టిపిటిఎఫ్ మాస పత్రిక సంపాదకులు మునిగడప రామాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు గిరిజన సంక్షేమ శాఖ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యులు రామారావు, బద్రు, నరసింహారావు, రవి యూటీఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు వివిధ కుల సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.





## వేములవాడలో ఎమ్మెల్యే "పాడి" కౌశిక్ జన్మదిన వేడుకలు

**ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**

శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం వేములవాడ ఆలయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ హుజరాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నిండు నూరేళ్లు జీవించాలని ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు సేవలు అందించాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నట్లు కొలిపాక తో పాటు సీనియర్ టీఆర్ఎస్ నేత స్థానిక కౌన్సిలర్ తాళ్ళపల్లి శ్రీనివాస్ లు తెలిపారు. ముందుగా ఆలయం బయట జన్మదిన కేక్ కట్ చేసి స్థానికులకు కేకులు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం లాంగ్ లైవ్ కౌశిక్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పార్టీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి రజిత, నాయకులు కృష్ణమూర్తి, పి లింగారెడ్డి, విగ్నేష్, వర్షిని, మేఘన, దీపిక, రాధిక పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో ఘనంగా కౌశిక్ జన్మదిన వేడుకలు

## గందె రాధిక ఆహ్వానం మేరకు తరలివచ్చిన పార్టీ శ్రేణులు

## కౌశిక్ రెడ్డి డైనమిక్ లీడర్... గందె రాధిక వెల్లడి

**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజా తీర్పు ప్రతినిధి హుజురాబాద్**




హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి టిఆర్ఎస్ శాసనసభ్యులలోనే డైనమిక్ పర్సన్ గా రాణిస్తున్నారని... రాష్ట్ర రాజకీయాలలో సైతం ఆయన తనకంటూ ప్రత్యేకమైన ఫాలోయింగ్‌ను ఏర్పరచు కోవడం తమ అందరికీ గర్వకారణంగా ఉందని హుజు రాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పుట్టినరోజున పురస్కరించుకొని శనివారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద గందె రాధిక ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు... పార్టీ ముఖ్య నాయకులు... ప్రజా ప్రతినిధులు... కౌన్సిలర్లు... కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి చైర్పర్సన్ అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాధిక మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు... మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు ఎమ్మెల్యే అంటే అమితమైన అభిమానమని.... టిఆర్ఎస్ పార్టీలో కూడా ప్రతి ఒక్కరూ కౌశిక్ రెడ్డి అంటే ఎంతో అభిమానం చూపుతారని ఆమె గుర్తు చేశారు. కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో టిఆర్ ఎస్ పార్టీ గ్రామ గ్రామాన పటిష్టంగా ఉందని... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గం లోని మెజార్టీ సర్పంచులను... జడ్పిటిసి లను... జమ్మికుంట కమలాపూర్ మున్సిపాలిటీలను... మండల ప్రజా పరిషత్తులు తమ పార్టీ కైవసం చేసుకుం టుందని... ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉంటూ స్థానిక సంస్థల ఎన్నికలలో 90% స్థానాలను కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని అధినేత అయినటువంటి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని మున్సిపల్ చైర్ పర్సన్ గద్దె రాధిక ఈ సందర్భంగా వెల్లడించారు. హుజు రాబాద్ మండలంలోనే కాకుండా జమ్మికుంట కమలా పూర్ ఇల్లంతకుంట వీణవంక చల్లూరు వావిలాల తదితర ప్రాంతాలలో కూడా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయని... పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ వేడుకలలో పాల్గొని ఈ కార్యక్రమాలను ఒక పండుగలా జరుపుకున్నట్లు గందె రాధిక శ్రీనివాస్ తెలిపారు. రాబోయే ఎన్నికలలో కూడా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని రెండవ పర్యాయం శాసనసభ్యునిగా తాము గెలిపించుకుంటామని ఆమె ప్రకటించారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నను ప్రతి ఒక్కరు నేరుగా ఎమ్మెల్యే వద్దకు వచ్చి విన్నవించుకోవాలని... సాధ్యమైనంత వేరకు సమస్యల పరిష్కారం కోసం కౌశిక్ రెడ్డి చిత్తశుద్ధితో పరిష్కరించడానికి ప్రయత్నిస్తూనే ఉంటారని... నిత్యం ప్రజల మధ్యన ఉండడానికి తమ నాయకుడు ఇష్టపడుతుంటారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ జన్మదిన వేడుకలలో రాధిక శ్రీనివాస్ తో పాటు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి అపరాజ ముత్యం మొలుగూరి సృజన పూర్ణచందర్ కే సి రెడ్డి లావణ్య నరసింహారెడ్డి ముక్క రమేష్ సుశీల ఉమామహేశ్వర్ ఉజ్మ ఇమ్రాన్ ప్రతాపకృష్ణ మంజుల సంగెం ఐలయ్య చింత శ్రీనివాస్ అంజాదుల్లా కోహెడ కమలాకర్ శ్రీదేవి బిక్షపతి శివ బంజారా సదానందం దిల్ శీను అఖిల్ గౌడ్ తోపాటుగా పెద్ద సంఖ్యలో టిఆర్ఎస్ కార్యకర్తలు కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## సంబంధాల బలోపేతమే లక్ష్యం

### కువైట్ పర్యటనలో ప్రధాని మోడీ

కువైట్ : భారత ప్రధాని నరేంద్రమోడీ రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం కువైట్ చేరుకున్నారు. 1981లో ప్రధానిగా ఉన్న సమయంలో ఇందిరాగాంధీ కువైట్‌ని సందర్శించారు. 2009లో భారత ఉప రాష్ట్రపతి హామీద్ అన్సారీ ఈ పశ్చిమాసియా దేశాన్ని సందర్శించారు. దాదాపు 43 ఏళ్ల తర్వాత కువైట్‌లో పర్యటించిన రెండవ ప్రధానిగా మోడీ నిలిచారు. కువైట్ అమీర్ షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జాబర్ అల్ – సబా%ం% ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ పర్యటించనున్నారు. మోడీ రెండు రోజుల పర్యటనలో కువైట్ ప్రధాని, ఆ దేశ యువరాజు సబా అల్ – ఖలిద్ అల్ – సబాతో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, విద్యుత్, సంస్కృతులపై, ప్రజల మధ్య సంబంధాలపై ఇరువురు ప్రధానులు చర్చించుకోనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మోడీ భారతీయ బ్లూ కాలర్ కార్మికులు ఉన్న లేబర్ క్యాంప్‌ను కూడా సందర్శించనున్నారు. మోడీ పర్యటన ఇరు దేశాల మధ్య కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. రామాయణ, మహాభారతాలను అరబిక్‌లోకి అనువదించిన అబ్దుల్లా అల్ బరౌన్, వాటిని ప్రచురించిన అబ్దుల్ లతీఫ్ అల్ నసీఫ్‌లను మోడీ శనివారం కలుసుకున్నారు. ఇరు దేశాల మధ్య భవిష్యత్తుల్లో భాగస్వామ్యానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించు కోవడానికి ఈ పర్యటన ఒక అవకాశం కల్పించిందని మోడీ ఢిల్లీ నుండి బయలుదేరడానికి ముందుగా వ్యాఖ్యానించారు. కువైట్‌లో భారతీయులు 21శాతంగా వున్నారు. అక్కడి కార్మిక శక్తిలో 30శాతం మంది భారతీయులే.



## జమ్ముకాశ్మీర్‌లో 'శీతాకాలం' ప్రారంభం

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో తీవ్రమైన శీతాకాలంగా పేర్కొనే చిలై కాలన్ శనివారం నుంచి ప్రారంభమైంది. శ్రీనగర్‌లో రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 8.5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. గత 50 ఏళ్లలో డిసెంబరు నెలకు ఇదే కనిష్ట ఉష్ణోగ్రత అని భారత వాతావరణ శాఖ తెలిపింది. కాశ్మీర్ లోయలో ఇతర ప్రాంతాల్లోనూ ఉష్ణోగ్రతలు క్షీణించాయని వెల్లడించింది. శ్రీనగర్‌లో గురువారం రాత్రి కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 6.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని, శుక్రవారానికి ఇది మైనస్ 8.5కు పడిపోయిందని వాతావరణ శాఖ తెలిపింది. శ్రీనగర్‌లో 1974 డిసెంబరులో నమోదైన 10.3 డిగ్రీల సెల్సియస్ తరువాత ఇదే కనిష్ణ ఉష్ణోగ్రత అని, 1891 నుంచి ఇది మూడో కనిష్ట ఉష్ణోగ్రత అని వాతావారణ శాఖ తెలిపింది. పహల్గాం, గుల్మార్గ్, కొనిబాల్, పాంపోర్, ఖాజిగుండ్, కుప్వారా వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు క్షీణించాయి. తక్కువ ఉష్ణోగ్రతతో దాల్ సరస్సులో చాలా భాగం గడ్డకట్టింది. లోయలోని అనేక ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుంది. చిలై కాలన్ అనేది దాదాపు 40 రోజుల పాటు ఉంటుంది. ఈసారి ఈ కాలం 2025 జనవరి 31 వరకూ ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

## అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రచారం

### 24న దేశవ్యాప్తంగా అంబేద్కర్ సమ్మాన్ మార్చ్‌లు

### రాష్ట్రపతి, అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతులు

న్యూఢిల్లీ: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రచారం ముమ్మరం చేసింది. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో రిజర్వేషన్‌లను అంతం చేయడానికి బిజెపి ప్రయత్నిస్తోందనే అంశాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రచారానికి సిద్ధమైంది. శనివారం నాడిక్కడ ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షులు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఆ పార్టీ ఎంపి కెసి వేణుగోపాల్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అలాగే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శనివారం విలేకరుల సమావేశాలు నిర్వహించింది. అంబేద్కర్ సమ్మాన్ (గౌరవం) రాబోయే కొద్ది రోజుల్లో ప్రదర్శనలు నిర్వహించాలని సూచించింది. 'మనుస్మృతి ఆరాధకులకు వ్యతిరేకంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వారసత్వాన్ని రక్షించడానికి మేము పోరాడతాము. కాంగ్రెస్ వారం రోజులపాటు డాక్టర్ అంబేద్కర్ సమ్మాన్ నిర్వహిస్తుంది' అని కెసి వేణుగోపాల్ 'ఎక్స్' ప్రకటించారు. కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు, పార్టీ కార్యవర్గ సభ్యులు, పార్టీ సీనియర్ నేతలు ఆది, సోమవారాల్లో తమ నియోజకవర్గాలు, సొంత జిల్లాల్లో 150 మంది విలేకరుల సమావేశాలు నిర్వహించనున్నారు. '24న దేశవ్యాప్తంగా బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్‌లు నిర్వహిస్తాం. అమిత్ షా రాజీనామాను డిమాండ్ చేస్తూ జిల్లాల కలెక్టర్లు, రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పిస్తాం' అని వేణుగోపాల్ తెలిపారు.





## ఆర్థిక దిగ్బంధనాన్ని ఎత్తివేయాలంటూ క్యూబాలో భారీ ర్యాలీ

హవానా : తీవ్రవాదానికి క్యూబా ఊతమిస్తోందనే అమెరికా ఆరోపణలను క్యూబా అధ్యక్షుడు మిగుయెల్ డియాజ్ కానెల్ తీవ్రంగా ఖండించారు. అవన్నీ అనైతికమైన, తప్పుడు ఆరోపణలని ఆయన వ్యాఖ్యానించారు. క్యూబా పట్ల అమెరికా అనుసరించే విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వేలాదిమంది క్యూబన్లు జోస్ మార్టి సామ్రాజ్యవాద వ్యతిరేక వేదిక వద్ద శుక్రవారం పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. అమెరికా అమలు చేస్తున్న ఆర్థిక ఆంక్షలకు ఇక స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తూ క్యూబా ప్రభుత్వం ఈ ప్రదర్శనకు పిలుపునిచ్చింది. తీవ్రవాదానికి దోహదపడే దేశాల జాబితా నుండి క్యూబాను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. క్యూబా సామాజిక, ఆర్థిక వ్యవస్థలకు వ్యతిరేకంగా తీవ్రవాద కార్యకలాపాలు చేపట్టేందుకు పారా మిలటరీ బలగాలకు శిక్షణ ఇచ్చే దేశం ఇటువంటి ఆరోపణలు చేయడం చాలా అనైతికమని క్యూబా అధ్యక్షుడు తీవ్రంగా నిరసించారు. ఈ జాబితాలో క్యూబాను కొనసాగించడం సమర్ధనీయం కాదని విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ సహా అమెరికా ప్రభుత్వ సీనియర్ అధికారులు కూడా అంగీకరించారని క్యూబా అధ్యక్షుడు పేర్కొన్నారు. ఆ జాబితాలో క్యూబాను కొనసాగించడం, నిర్దాక్షిణ్యంగా ఆంక్షలను అమలు చేయడం తక్షణమే విరమించాల్సి వుందని అధ్యక్షుడు స్పష్టం చేశారు. తమ హక్కులు, సార్వభౌమా ధికారం విషయంలో క్యూబన్లు అందరూ సమైక్యతతోనే వున్నారని ఈ ప్రదర్శన మరోసారి స్పష్టం చేసింది.

## 25మంది పౌరులకు జైలు శిక్ష

ఇస్లామాబాద్ : గతేడాది మే 9న అంటే మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అరెస్టు అనంతరం చెలరేగిన అల్లర్లకు సంబంధించిన కేసుల్లో 25మంది పౌరులకు పాకిస్తాన్ మిలటరీ కోర్టులు శిక్షలు విధించాయి. అల్లర్ల సందర్భంగా మిలటరీ స్థావరాలపై దాడులకు పాల్పడినందుకు వీరికి రెండు నుండి పదేళ్ల పాటు జైలు శిక్ష విధించినట్లు ఆర్మీ శనివారం ప్రకటించింది. 2023 మే 9న తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) మద్దతుదారులు రావల్పిండిలోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్, ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనంతో సహా పలు మిలటరీ స్థావరాలపై దాడులు జరిపారు. అవినీతి కేసులో తమ నేతను అరెస్టు చేసినందుకు వారు ఆగ్రహంతో ఈ దాడులకు దిగారు.దేశంలో పలు ప్రాంతాల్లో రాజకీయ ప్రేరేపిత హింసాకాండ చెలరేగిందని, ఇది పాకిస్తాన్ చరిత్రలో ఓ చీకటి అధ్యాయమని మిలటరీ ఒక ప్రకటనలో పేర్కొంది.

## ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పెరేడ్..

### అంతర్ జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, పరేడ్ గ్రౌండ్స్ నందుధ్యానదినోత్సవ వేడుకలు..

**సంగారెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి**




వీక్లీ పరేడ్‌లో భాగంగా సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, కానిస్టేబుల్స్ కు వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం అని, శారీరకంగా, మానసికంగా ఫిట్ గా ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితులలోనైనా విధులను సమర్ధవంతంగా నిర్వర్తించగలం అన్నారు. ప్రతి రోజు వ్యాయామం చేస్తూ ఫిజికల్ ఫిట్ నెస్ ను కాపాడుకోవాలని సూచించారు. ఒక్కొక్క ప్లటూన్ ను క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. సిబ్బంది డ్రెస్సింగ్/ టర్న్ ను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ నీట్ డ్రెస్సింగ్/ టర్న్ అవుట్ మెయింటెన్ చేయాలని అన్నారు. 10 వారాల శిక్షణలో భాగంగా అన్ని రకాల విధులను గురించి ట్రైన్ చేయడం జరుగుతుందని వీక్లీ ప్రతిపాదికన నిర్వహిస్తున్న ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో పోలీస్ శాఖ పని తీరు, వివిధ సెక్షన్స్, ఆర్టికల్స్ మరియు నూతన చట్టాల గురించి వివరించడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు అన్ని విభాగాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రోజు నిర్వహించే విధులను డైరీలో రాయాలని సూచించారు. అన్ని రకాల విధుల గురించి అవగాహన కలిగి ఎలాంటి విధులనైనా సమర్ధవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మొదటి అంతర్ జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని పరేడ్ గ్రౌండ్ నందు అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ధ్యానం చేయడం వలన మానసికంగా ఒత్తిడిని అధిగమించవచ్చునని, ప్రతి రోజు ధ్యానం చేస్తూ శ్వాస మీద ధ్యాస ఉంచడం వలన అనేక రకాల ఆరోగ్య సమస్యలను దూరం చేయవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు చిత్రబాల, మనోజ్, యస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఆర్.ఐ.లు రామ రావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్ మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్స్, ప్లటూన్ ఇంచార్జ్ లు, ఐటి సెల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్వీయ రక్షణకు కరాటే ఎంతో అవసరం

### కోహెడ ఎస్సై అభిలాష్

**( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ డిసెంబర్ 21 )**

స్వీయ రక్షణ కోసం నేటి కాలంలో ప్రతి ఒక్కరు కరాటే శిక్షణ పొందడం అత్యవసరమని కోహెడ ఎస్ఐ అభిలాష్ పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో కరాటే బెల్ట్ లు సర్టిఫికెట్ల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన చీఫ్ ఎగ్జామినర్ పోలీసు కరాటే ఇన్స్ట్రక్టర్ వసంత కుమార్ తో హాజరై మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న 22 మంది విద్యార్థులకు ఎల్లో బెల్ట్ ప్రధానం చేశారు. పాఠశాలలలో విద్యార్థులకు కరాటే నేర్పించడం పట్ల ఎస్సై అభిలాష్ సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు కరాటే శిక్షణ జిల్లాలకే పరిమితంగా ఉండేదని నేటి కాలంలో గ్రామాలలో సైతం నేర్పించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఇతర ఆటలతోపాటు కరాటే కూడా నేర్చుకోవాలని సూచించారు. గ్రామీణ మండల స్థాయిలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ అశోద శైలజ, కరస్పాండెంట్ అశోద అంజయ్య, శిక్షకులు ప్రవీణ్ కుమార్, మానస, వంశీ ఉపాధ్యాయ బృందం తల్లితండ్రులు పాల్గొన్నారు.



# బీసీసీఐకి శ్రేయాస్ అయ్యర్ క్లియర్ మెసేజ్.. 50 బంతుల్లో 10 సిక్సర్లతో సెంచరీ

ఈ ఏడాది ప్రారంభంలో సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా నుంచి తనను తొలగించిన బీసీసీఐ కి శ్రేయాస్ అయ్యర్ ఓ క్లియర్ మెసేజ్ ఇచ్చాడు. విజయ్ హజారే ట్రోఫీ లో అద్భుత సెంచరీ ద్వారా ఈ మెసేజ్ పంపాడు. ముంబై జట్టు కెప్టెన్‌గా వ్యవహరించిన అయ్యర్.. కేవలం 50 బంతుల్లో సెంచరీ బాది తన జట్టును పటిష్ఠ స్థితిలో నిలిపాడు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లోని నరేంద్రమోదీ స్టేడియం లో కర్ణాటక జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అయ్యర్ ఈ ఘనత సాధించాడు. కర్ణాటకతో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబైకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఏడు పరుగుల వద్ద వికెట్ పడింది. అయితే రెండో వికెట్‌కు ఆయుష్ మాత్రే (78), హార్దిక్ తమోర్ (84) 141 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి ముంబైకి బలమైన పునాది వేశారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ (114).. శివమ్ దూబే (63) తో కలిసి 148 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. దూబే 36 బంతుల్లో ఐదు సిక్సులు, ఐదు ఫోర్‌లతో 63 పరుగులు చేయగా, అయ్యర్ 55 బంతుల్లో 10 సిక్సర్‌లతో 114 పరుగుల



రాబట్టాడు. 50 బంతులకే సెంచరీ పూర్తిచేశాడు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు అయ్యర్ అద్భుత ప్రదర్శన బీసీసీఐకి క్లియర్ మెసేజ్‌గా చెప్పవచ్చు. సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో తనకు చోటు కల్పించాలని బీసీసీఐకి అయ్యర్ స్పష్టంగా సందేశం పంపినట్లయ్యింది. ఇదిలావుంటే ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో పంజాబ్ కింగ్స్ ఎలెవన్ ఫ్రాంచైజీ శ్రేయాస్ అయ్యర్‌ను రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది.

## చాంపియన్స్ ట్రోఫీ సన్నాహాలు.. పాక్‌కు ప్రత్యేక బృందాన్ని పంపిన ఐసీసీ

వచ్చే ఏడాది చాంపియన్స్ ట్రోఫీ వచ్చే ఏడాది పాక్ వేదికగా జరుగననున్నది. ఈ టోర్నీని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు అంగీకారం తెలిపింది. ఈ క్రమంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్షించేందుకు ఐసీసీ పాక్‌కు టీమ్‌ని పంపింది. అదే సమయంలో జనవరిలో జరుగనున్న ముక్కోణపు సిరీస్‌కు ముందు భద్రత, ఇతర ఏర్పాట్లను సమీక్షించేందుకు న్యూజిలాండ్ క్రికెట్ సైతం పాక్‌కు ఓ స్పెషల్ టీమ్‌ని పంపింది. పాకిస్తాన్‌తో పాటు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు ముక్కోణపు సిరీస్‌లో పాల్గొననున్నాయి. భద్రతా నిపుణుడు రెగ్ డికాసన్, న్యూజిలాండ్ ప్లేయర్స్ అసోసియేషన్ ప్రతినిధి బ్రాడ్ రోడెన్ న్యూజిలాండ్ జట్టులో ఉన్నారు. వారంతా కరాచీ, లాహోర్‌లో భద్రతా ఏర్పాట్లతో పాటు ఇతర సన్నాహకాలను సమీక్షించనున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడే మ్యాచులన్నీ తటస్థ వేదికల్లో జరుగుతాయని ఐసీసీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్య హోదాలో పాక్‌తో పాటు యూఏఈలో భారత్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ మేరకు ఐసీసీ, పీసీబీ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు ఫలవంతమయ్యాయి. హైబ్రిడ్ మోడల్‌కు ఓకే చెప్పిన పీసీబీ.. 2024 నుంచి 2027 వరకు జరిగే టోర్నీల్లో తాము కూడా భారత్‌లో పర్యటించమంటూ స్పష్టం చేయడంతో తటస్థ వేదికలపై నిర్వహణకు బీసీసీఐ సైతం అంగీకరించింది. ఈ క్రమంలో సన్నాహాలను సమీక్షించేందుకు ఐసీసీ పాక్‌కు ఒక బృందాన్ని పంపింది.

## అన్మోల్ అదరహో

### లిస్ట్-ఏలో వేగవంతమైన సెంచరీ

### 35 బంతుల్లోనే శతక ధమాకా



అహ్మదాబాద్: విజయ్ హజారే వన్డే టోర్నీలో తొలి రోజే రికార్డులు బద్దల య్యాయి. చాంపియన్స్ ట్రోఫీలో బెర్తు దక్కించు కోవడమే లక్ష్యంగా ప్లేయర్లు రికార్డుల మోత మోగించారు. అరుణా చల్‌ప్రదేశ్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ బ్యాటర్ అన్మోల్‌ప్రీత్‌సింగ్(45 బంతుల్లో 115 నాటౌట్, 12ఫోర్లు, 9సిక్స్‌లు) ధనాధన్ సెంచరీతో విరుచుకుపడ్డాడు. పూర్తి ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో పంజాబ్ 9 వికెట్ల తేడాతో అరుణాచల్‌ప్రదేశ్‌పై ఘన విజయం సాధించింది.

## పీఎఫ్ మోసం కేసులో.. మాజీ క్రికెటర్ ఊతప్పకు అరెస్టు వారెంట్ జారీ



మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప కు అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు పీఎఫ్ ఇచ్చే అంశంలో అతను మోసానికి పాల్పడినట్లు తేలింది. అతనికి చెందిన బట్టల కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ఖాతాల్లోకి పీఎఫ్ జమ చేయలేదు. అయితే 27వ తేదీ వరకు అతని టైం కల్పించారు. ఒకవేళ 24 లక్షల బకాయి చెల్లించకుంటే అతన్ని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి. బెంగుళూరుకు చెందిన సెంటొరస్ లైఫ్ స్టయిల్ బ్రాండ్స్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆ కంపెనీ సుమారు 24 లక్షలు చెల్లించాల్సి ఉంది. కానీ ఆ డబ్బులు అతను చెల్లించలేదని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ సదాక్షరి గోపాల్ రెడ్డి తన అరెస్టు వారెంట్‌లో పేర్కొన్నారు. డిసెంబర్ నాలుగవ తేదీన ఆ వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు చెందిన పీఎఫ్ అమౌంట్‌ను విత్‌డ్రా చేసినట్లు ఊతప్పపై ఆరోపణలు ఉన్నాయి. అయితే అతను ఉద్యోగుల అకౌంట్లలోకి నిధులను డిపాజిట్ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పేద కార్మికుల పీఎఫ్ అకౌంట్లను సెటిల్ చేయని ఊతప్పను అరెస్టు చేయాలని లేఖలో కోరారు. భారత జట్టు తరపున 59 అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆడాడు. ఐపీఎల్‌లో అతను పాపులర్ ప్లేయర్. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఊతప్ప 1183 రన్స్ చేశాడు. దాంట్లో ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## భారత్ X వెస్టిండీస్

### నేడు తొలి వన్డే పోరు



భారత్, వెస్టిండీస్ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు ఆదివారం తెరలేవనుంది. తాజాగా ముగిసిన టీ20 సిరీస్‌ను దక్కించుకున్న టీమ్‌ఇండియా మంచి జోరుమీదుండగా, వన్డే సిరీస్‌లో పుంజుకోవాలని విండీస్ పట్టుదలగా ఉంది. మధ్య కాలంలో వన్డేల్లో విండీస్‌పై భారత్‌దే ఆధిపత్యమైనా..కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ ఫిట్‌నెస్ ఆందోళన కల్గిస్తున్నది. మోకాలి గాయం కారణంగా కౌర్..విండీస్‌తో చివరి రెండు టీ20లకు దూరమైన సంగతి తెలిసిందే. కౌర్ గైర్హాజరీలో స్మృతి మందన సూపర్ ఫామ్‌తో అదరగొట్టింది. టీ20ల్లో ప్రదర్శనను వన్డేల్లోనూ కొనసాగించేందుకు మందన సిద్ధంగా ఉన్నది. గత 10 వన్డేల్లో మందన 60 సగటుతో 599 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్‌తో భారత బ్యాటింగ్ బలంగా కనిపిస్తున్నది.



## మెంటల్ మాస్ మావ.! ఎన్టీఆర్ హీరోయిన్ ఇప్పుడు ఎలా ఉందో చూస్తే.. నోరెళ్లబెట్టాల్సిందే

ఈ చిన్నది ఎవరో గుర్తుపట్టారా.? తెలుగులో ఈ బ్యూటీ నటించింది తక్కువ సినిమాలే అయినా ప్రేక్షకులను తన అందంతో ప్రేక్షకులను కవ్వించింది.ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటుంది ఈ వయ్యారి భామ . ఇంతకూ తాను ఎవరంటే. ఎన్టీఆర్ సరసన నటించిన ఈ బ్యూటీ మరెవరో కాదండీ.! మంజరీ ఫడ్నిస్. అల్లరి నరేష్‌తో 'సిద్దూ ఫ్రం శ్రీకాకుళం' అనే చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో హద్దులు లేని అందాల ఆరబోత ఒలకబోసి.. కుర్రాళ్ల గుండెల్లో సెగలు రేపింది. ఇక ఈ సినిమా తర్వాత దర్శకుడు కె. విశ్వనాథ్ తెరకెక్కించిన 'శుభప్రదం' అనే మూవీలో మెరిసింది. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర హిట్ కాకపోయినా.. మంజరీ నటనకు మాత్రం మంచి మార్కులు పడ్డాయి. అనంతరం యంగ్ టైగర్ సరసన 'శక్తి' సినిమాలో కనిపించింది.

## లవ్ టుడే లవ్లీ బ్యూటీ.. ఇవానా పాప అసలు ఏమైపోయింది..



ఇవానా నటించిన నాచియార్ అనే సినిమా తమిళ్ లో మంచి విజయం సాధించింది. ఈ సినిమా తెలుగులో జాన్సీగా రిలీజ్ అయ్యింది. ఈ సినిమాలో జోతిక ప్రధాన పాత్రలో నటించగా ఇవానా సహాయక పాత్రలో నటించింది. అలాగే లవ్ టుడే సినిమాతో సక్సెస్ అందుకుంది. ఈ సినిమా తమిళ్ తో పాటు తెలుగులోనూ మంచి విజయాన్ని అందుకుంది. చిన్న సినిమా గా వచ్చి సంచలన విజయం సాధించిన లవ్ టుడే హీరోయిన్ ఇవానా.. ఈ సినిమా తర్వాత హీరోయిన్ ఇవానా అందానికి, నటనకు ఫిదా అయ్యారు ప్రేక్షకులు. చూడముచ్చటైన ఈ అమ్మడి రూపం కుర్రాళ్లను కట్టిపడేసింది. దాంతో ఈ అమ్మడు గురించి గూగుల్ ను గాలించేస్తున్నారు కుర్రకారు. ఇవానా అసలు పేరు అలీనా షాజీ. అయితే ఈ పేరు పలకడానికి కష్టంగా ఉండటంతో ఇవానా గా మార్చుకుంది. ఈ బ్యూటీ తన క్యూట్ నెస్ తో కుర్రాళ్లను కట్టిపడేస్తుంది. ఇవానా నటించిన నాచియార్ అనే సినిమా తమిళ్ లో మంచి విజయం సాధించింది. ఈ సినిమా తెలుగులో జాన్సీగా రిలీజ్ అయ్యింది. ఈ సినిమాలో జోతిక ప్రధాన పాత్రలో నటించగా ఇవానా సహాయక పాత్రలో నటించింది. లవ్ టుడే సినిమాతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది ఈ చిన్నది. కానీ ఈ బ్యూటీ తెలుగులో సినిమాలు చేయడం లేదు. ఇటీవలే తమిళ్ లో సినిమా చేసింది. ఆ సినిమా చోరుడు అనే టైటిల్ తో ఓటీటీలో అందుబాటులో ఉంది. లవ్ టుడే సినిమాతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది ఈ చిన్నది. కానీ ఈ బ్యూటీ తెలుగులో సినిమాలు చేయడం లేదు. ఇటీవలే తమిళ్ లో సినిమా చేసింది. ఆ సినిమా చోరుడు అనే టైటిల్ తో ఓటీటీలో అందుబాటులో ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా బ్లాక్ కలర్ డ్రస్ లో క్రేజీ పిక్స్ ను షేర్ చేసింది.



## ఆ నలుగురికీ గేమ్ చేంజర్ చాలా ఇంపార్టెంట్.. సక్సస్‌పై భారీ ఆశలు..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ గేమ్ చేంజర్. ట్రిపులార్ లాంటి బ్లాక్ బస్టర్ తరువాత చరణ్ హీరోగా తెరకెక్కుతున్న సినిమా కావటంతో గేమ్ చేంజర్ మీద భారీ అంచనాలు ఉన్నాయి. అంతేకాదు ఈ సినిమా చరణ్ కెరీర్ కు కూడా చాలా కీలకం. ట్రిపులార్ తో పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ అందుకున్న చరణ్, ఇప్పుడు గేమ్ చేంజర్ తో అదే ఫీట్ ను రిపీట్ చేయాల్సి ఉంది. ట్రిపులార్ లో చరణ్ తో పాటు నటించిన ఎన్టీఆర్, సోలో హీరోగా చేసిన దేవరతో పాన్ ఇండియా రేంజ్ లో హిట్ అందుకున్నారు. దీంతో ఇప్పుడు చరణ్ నుంచి కూడా అదే రిజల్ట్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు ఫ్యాన్స్. అందుకే ఈ సినిమా రిలీజ్ కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. చరణ్ కూడా గేమ్ చేంజర్ తో పాన్ ఇండియా స్టార్ గా సెటిల్ అవ్వాలని ప్లాన్ చేస్తున్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020